E69 NEWS

# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు    జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో

పని చేయుటకు నియోజకవర్గాలవారీగా

విలేకరులు కావలెను వాట్సాప్ నెం:

9959812941-9949356387

PUBLISHED: TELANGANA  సంపుటి : 01  సంచిక : 123 శుక్రవారం, ఏప్రిల్ 10, 2026  ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్  పేజీలు: 08  వెల :05/-



## వ్యతిరేక వార్తలు వస్తే దాడులు చేయడం సరికాదు

**శాంతియుత నిరసనలతో ఖండించాలి**

**మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు**

**చిత్తూరు,ఏప్రిల్ 9 :** పత్రికల్లో, మీడియాల్లో ఏమైనా అసత్య ప్రసారాలు వస్తే వా టిపైన శాంతియుతంగా నిరసనలు తెలిపే హక్కు ఉం దని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య మిగతా2లో...



## సామూహిక అత్యాచారం.. యువతి హత్య

**- ఆస్పత్రి ఎదుట బంధువుల ఆందోళన**

**వర్ధన్నపేట,ఏప్రిల్ 9 :** రాయపర్తి మండలంలో సామూహిక హత్యాచారం తీవ్ర కలకలం రేపింది. మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతిపై నలుగురు యువకులు హత్యాచారానికి మిగతా2లో...

## సోషల్ మీడియా పోస్టింగ్‌లపై హైకోర్టు ఆగ్రహం

**- పోలీసులు కఠినంగా ఉంటే ఇలా జరిగేది కాదని వ్యాఖ్య**

2లో




## జూన్ 2నుంచి స్కూల్ విద్యార్థులకు అల్పాహారం

- ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం
- డిప్యూటి సిఎం భట్టి విక్రామర్క వెల్లడి

**ఖమ్మం,ఏప్రిల్ 9 :** కేసీఆర్ హయాంలోని పదేళ్లు వనరులు దోపిడీకి గురికావటం వల్ల తెలంగాణలో అభివృద్ధి జరగలేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. విద్య ద్వారానే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. గురువారం ఎర్రుపాలెంలో అమ్మ పౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. అక్షరమే ఆయుధంగా ప్రతి విద్యార్థి ఎదగాలని ఆకాంక్షించారు. జూన్ 2వ తేదీ నుంచి విద్యార్థులకు అల్పాహార పథకం అమల్లోకి తీసుకువస్తామని తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామని వివరించారు. ప్రతి బిడ్డకు ఉచితంగా మెరుగైన విద్య అందిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో 100 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు శ్రీకారం చుడతామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మధిర నియోజకవర్గ రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రణాళిక బద్దంగా కృషి చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నెస్పీ ఆయకట్టు పరిధిలో చివరి భూములకు సాగునీరు అందించాలన్నదే తన సంకల్పమని తెలిపారు. రూ.36 కోట్లతో కట్టలేరు కాలువల మరమ్మతులను చేపట్టామని అన్నారు. ఎన్నెస్పీ కెనాల్ మూడవ జోన్ పరిధిలో ఉన్న భూములను రెండవ జోన్ కిందకు తీసుకువచ్చి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందజేస్తున్నామని వివరించారు. బీఆర్ఎస్ హయాంలో సీతారామ ప్రాజెక్ట్‌ను గాలికొదిలేశారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సీతారామకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేయిస్తున్నామని స్పష్టం చేశారు. వ్యవసాయం, పరిశ్రమలు, విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. మిగతా2లో...



## జీవన్‌రెడ్డికి బీఆర్ఎస్ సాదర ఆహ్వానం

- కేసీఆర్‌కు, జీవన్‌రెడ్డికి 40ఏండ్లకుపైగా స్నేహం : కేటీఆర్
- కేసీఆర్‌తో కలిసి పనిచేసే అవకాశం వచ్చింది : జీవన్‌రెడ్డి
- జగిత్యాలలో జీవన్‌రెడ్డితో కేటీఆర్ భేటీ
- 13 లేదా 27న కేసీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకునే అవకాశం



**జగిత్యాల,ఏప్రిల్ 9** తెలంగాణ రాజకీయాల్లో మరో కీలకపరిణామం చోటుచేసుకుంది. మాజీ మంత్రి జీవన్‌రెడ్డిని బీఆర్ఎస్‌లోకి సాదర స్వాగతం పలుకుతున్నట్టు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి టి.జీవన్‌రెడ్డితో గురువారం జగిత్యాలలోని ఆయన నివాసంలో భేటీ అయ్యారు. నాయకులు ఎల్.రమణ, కె.విద్యాసాగర్‌రావు, కొప్పుల ఈశ్వర్, కె.సంజయ్ కుమార్, పాడి కౌశిక్‌రెడ్డితో కలిసి వెళ్లిన కేటీఆర్ జీవన్‌రెడ్డిని శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి పార్టీలోకి ఆహ్వానించారు. **జిల్లాలో ఘన స్వాగతం.. భారీ బైక్ ర్యాలీ** కేటీఆర్ జగిత్యాల రాకను పురస్కరించుకుని బీఆర్ఎస్ నియోజకవర్గ శ్రేణులు భారీ ఏర్పాట్లు చేశాయి. జగిత్యాల శివారులో పార్టీ నాయకులు మిగతా2లో...



## మూడు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్

**భారీగా పోలింగ్ శాతం నమోదు**

**అవాంఛనీయ ఘటనలు లేకుండా పోలింగ్ ప్రశాంతం**

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 9** అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పోలింగ్ జరిగింది. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు ఇసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంది. గురువారం సాయంత్రం మిగతా2లో...

## జీవన్‌రెడ్డిని కాంగ్రెస్ అన్నివిధాల ఆదరించింది

- గతంలో కెసిఆర్ పాలనను విమర్శించింది మరిస్తే ఎలా..?
- పొంగులేటిపై ఆరోపణలు కాదు..దమ్ముంటే చర్చకు రావాలి
- మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్




**హైదరాబాద్,ఏప్రిల్ 9 :** మాజీ మంత్రి జీవన్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరబోతున్న సందర్భంగా ఈ విషయంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని ప్రస్తావించారు. ఆయనకు ఉన్నతమైన గౌరవం ఇచ్చిందన్నారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ 14 సార్లు బీ ఫాం ఇచ్చిందని గుర్తుచేశారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ప్రజలు ఎన్నుకున్న నేత సీఎం రేవంత్‌రెడ్డి అని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి పోవాలి.. మార్పు రావాలి అనడానికి జీవన్ రెడ్డి ఎవరు..? అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో జరిగిన అవినీతి గురించి అనేక సార్లు జీవన్ రెడ్డి విమర్శించారని మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించారు. వాటిని మరచి ఇవాళ జీవన్ రెడ్డి మాట్లాడడం సరికాదన్నారు. ఆయనకు ఇష్టం లేకపోతే చేసేదేమీ లేదని, మిగతా2లో...



## సెల్ఫీ పిచ్చి ముగ్గురు యువతుల ప్రాణాలు తీసింది

- జలపాతం వద్ద సెల్ఫీ దిగుతూ ముగ్గురు మృత్యువాత
- మరొకరు ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రిలో చికిత్స

**అల్లూరి,ఏప్రిల్ 9 :** సరదాగా ఫోటోలు, సెల్ఫీలు తీసుకోవాలని యువత పడుతున్న ఆరాటం వారి ప్రాణాల మీదకు తెస్తోంది. సెల్ఫీ మాయలో పడి తమ వైపు పొంచి ఉన్న ముప్పును తెలుసుకోలేక అనేక మంది యువత ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు ఎన్నో. మిగతా2లో...

## తల్లిదండ్రులను చూసుకునే బాధ్యత పిల్లలదే

**- మంత్రి సీతక్క వ్యాఖ్యలు**



**మహబూబాబాద్,ఏప్రిల్ 9 :** తల్లిదండ్రులను వృద్ధాప్యంలో ప్రేమగా చూసుకోవడం పిల్లల బాధ్యత అని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. సమాజంలో వృద్ధుల పట్ల గౌరవం, ఆదరణ పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గురువారం మహబూబాబాద్‌లో మంత్రి సీతక్క పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మీడియాతో మాట్లాడారు. మిగతా2లో...

## పొంగులేటి కాదు.. పొంగులూటీ

- బాంబులు పేలుతాయన్న బాంబులేటి
- అవినీతిని దాచిపెట్టేందుకు నానా తంటాలు
- క్రషర్‌లో జరిగిన అవినీతిని సిఎం స్వయంగా చెప్పారు
- నాదర్‌గుల్ భూములు ప్రభుత్వానివైతే ..హైడ్రా ఎందుకు వెళ్లలేదు
- గొల్లపల్లి రిజర్వాయర్ వ్యతిరేక రైతులకు హరీష్ సంఘీభావం



2లో

## మూడు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

5 గంటలకు ఆయా రాష్ట్రాలో పోలింగ్ ముగిసింది. ఇప్పటి వరకు పుదుచ్చేరిలో 86.92 శాతం, అసోంలో 84.42 శాతం, కేరళంలో 75.01 శాతం పోలింగ్ నమోదు అయిందని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. గురువారం ఉదయం అసోం (126), కేరళం (140), పుదుచ్చేరి (30) లలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రారంభమైంది. ఉదయం నుంచే తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు బారులు తీరారు. ఈ ఎన్నికల పోలింగ్ వేళ.. ఏర్పాట్లను ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. ఆయా రాష్ట్రాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద భారీగా భద్రతా సిబ్బందిని మోహరించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. మొత్తం 296 నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కేరళ, పుదుచ్చేరిలలో సాయంత్రం 6గంటలకు పోలింగ్ ముగియగా.. అస్సాంలో ఐదు గంటలకే పూర్తయ్యింది. మూడు ప్రాంతాల్లోనూ ఈసారి భారీ సంఖ్యలో ఓటర్లు తరలివచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేరళలోని 140 నియోజకవర్గాల్లో 2.71 కోట్ల మంది ఓటర్లు ఉండగా.. పోలింగ్ బూత్‌లకు భారీగా తరలివచ్చారు. సాయంత్రం 5గంటల వరకు 75శాతం పోలింగ్ నమోదైంది. ఈసారి కోయ్‌కోడ్‌లో అత్యధికంగా 77శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. గత ఎన్నికల్లో రాష్ట్రంలో 74.06శాతం పోలింగ్ నమోదు కాగా.. ఈసారి స్వల్పంగా పెరిగింది. అస్సాంలో 126 నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్రంలో 2.5 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. సాయంత్రం 5గంటల వరకు 84శాతానికిపైగా పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. గత ఎన్నికల్లో 82శాతం పోలింగ్ నమోదు కాగా, ఈసారి మరింత పెరిగింది. దల్‌గావ్‌లో అత్యధికంగా 94.57శాతం పోలింగ్ నమోదైంది. పుదుచ్చేరిలోనూ భారీ సంఖ్యలో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇక్కడ మొత్తం 30 అసెంబ్లీ స్థానాలుండగా.. సాయంత్రం ఆరు గంటలకు పోలింగ్ ముగిసింది. ఐదు గంటల వరకే 86శాతం పోలింగ్ నమోదు కాగా.. ఇది మరింత పెరగనుంది. పోలింగ్ సమయం ముగిసినప్పటికీ.. అప్పటికే పోలింగ్ కేంద్రాల్లో క్యూ లైన్‌లలో ఉన్నవారికి టోకెన్లు ఇచ్చి పోలింగ్‌కు అనుమతించినట్లు సమాచారం. ఈ ఏడాది మార్చి రెండో వారంలో దేశంలోని నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలోని అసెంబ్లీలకు కేంద్రం ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకటించింది. అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీలకు ఏప్రిల్ 9వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపింది. తమిళనాడులోని 234 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23వ తేదీన ఒక దశలో ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని వెల్లడించింది. పశ్చిమ బెంగాల్‌లోని 294 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడతలుగా ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని పేర్కొంది. మే 4వ తేదీన ఈ ఐదు

## జీవన్‌రెడ్డికి బీఆర్ఎస్ సాదర ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)

కార్యకర్తలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అక్కడి నుంచి వందలాది బైకులతో భారీ ర్యాలీగా జీవన్‌రెడ్డి నివాసానికి చేరుకున్నారు. ఇప్పటికే కేటీఆర్ ఆయనతో ఫోన్‌లో చర్చలు జరపగా, ప్రత్యక్షంగా భేటీ అయ్యి పార్టీలోకి అధికారికంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్, జీవన్‌రెడ్డి మధ్య 40ఏండ్లకు పైగా స్నేహం ఉందన్నారు. 2014కు ముందు కూడా పార్టీలోకి ఆహ్వానించామని, ఇప్పుడు మరోసారి ఆహ్వానించామని తెలిపారు. రెండ్రోజుల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలుస్తానని జీవన్‌రెడ్డి చెప్పారని అన్నారు.

**27నెలలు క్షోభ : మాజీ మంత్రి జీవన్‌రెడ్డి**

27నెలలుగా చాలా క్షోభ అనుభవించానని మాజీ మంత్రి జీవన్‌రెడ్డి అన్నారు. తాను బీఆర్ఎస్‌లో చేరాలని నిర్ణయించుకున్నట్టు చెప్పారు. ఇప్పుడు కేసీఆర్‌తో పనిచేసే అవకాశం వచ్చిందని, బీఆర్ఎస్‌తో పనిచేస్తే రాష్ట్ర భవిష్యత్‌కు పాటుపడొచ్చని అన్నారు. బీఆర్ఎస్ కంటే మెరుగైన పాలన కోసం కాంగ్రెస్‌కు ఓటేశారని, కానీ రాష్ట్రంలో అభివృద్ధి తిరోగమనంలో ఉందన్నారు. కేటీఆర్ పర్యటన నేపథ్యంలో జీవన్‌రెడ్డి నివాసం వద్ద భారీగా పోలీసులు మోహరించగా, పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఏప్రిల్ 13 లేదా 27 న కేసీఆర్ సమక్షంలో జీవన్ రెడ్డి గులాబీ కండువా కప్పుకునే అవకాశం ఉన్నట్టు సమాచారం.

## పొంగులేటి కాదు..పొంగులూటీ

**వనపర్తి,ఏప్రిల్ 9 :** పొంగులేటి కాదు ఆయన బాంబులేటి.. పొగరులేటి అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. పవిత్రమైన అంబేద్కర్ సచివాలయంలో పొగరులేటి మాటలు.. నిజాలు దాచి అబద్దాలు మాట్లాడారని ఆగ్రహించారు. ఆయన మాటలు వింటే.. ఆయన ఎంత డిఫెన్స్‌లో ఉన్నారో అర్థమవుతోందని అన్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరె డ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన ఇదివరకు బాంబులు పడతాయని చెప్పి ఏడాది దాటిందని.. అవి తుస్సుమన్నాయని సెటైర్లు గుప్పించారు. ఆయనలో సరుకు లేనందునే తిట్ల దండకం అందుకున్నారని ధ్వజమెత్తారు. పిట్ట కథలు.. తిట్లు.. ఆయన ఆయాసం.. అన్నీ చూశామని విమర్శించారు. ఆయనతో పాటు సహచర మంత్రుల అవినీతి చిట్టా కూడా చదివారని ఎద్దేవా చేశారు. గురువారం వనపర్తి జిల్లా రేవల్లి మండలం నాగపూర్‌లో హరీశ్‌రావు పర్యటించారు. గొల్లపల్లి రిజర్వాయర్ వద్దంటూ నిరసన వ్యక్తం చేస్తున్న రైతులకు సంఘీభావం తెలిపారు. అనంతరం మీడియాతో హరీశ్‌రావు మాట్లాడారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, మల్లు భట్టి విక్రమార్క, సీఎం సోదరుల అవినీతి బాగోతాన్ని పొంగులేటినే బయట పెట్టారని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఆయన పొంగులేటి కాదు పొంగులూటీ అని వ్యగ్యంగా మాట్లాడారు. ఆయన క్రషర్‌లో జరిగిన అవినీతిని సీఎం రేవంత్‌రెడ్డినే స్వయంగా బయటపెట్టారని ఆరోపించారు. ప్రతిపక్షం కాదని.. తామే అన్ని విషయాలు వెలుగులోకి తెస్తామని అసెంబ్లీలోనే సీఎం చెప్పారని అన్నారు. సీఎం ఆదేశాలతో అన్ని శాఖల అధికారులు వెళ్లి.. రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు అనుమతులు లేవని నివేదిక ఇచ్చారని ప్రస్తావించారు. మరి అధికారులు, సీఎం చెప్పింది తప్పా.. పొంగులేటి చెప్పింది తప్పా అని ప్రశ్నించారు..

ఇదంతా మసిపూసి మారేడు కాయ చేసే ప్రయత్నమని ఆరోపించారు. తాము ఈ విషయాన్ని లేవనెత్తిన తర్వాతనే రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు చెందిన కంటైనర్‌పై రంగు వేసి, కాంగ్రెస్ జెండా తీసేశారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో నాదర్‌గుల్ భూములను 22 ఏలో పెట్టి రక్షించామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఈ భూములను ఎందుకు దాస్తున్నారని.. వీటి గురించి ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. ఇవి ప్రభుత్వ భూములని ఆర్డీఓ కోర్టులో చెప్పారని.. మరి ఎందుకు అక్కడి భూమిలో రోజుకోక కొత్త బోర్డు వెలుస్తోందని నిలదీశారు. ఇవి ప్రభుత్వ భూములు అయితే ఆక్రమణదారులపై హైడ్రా ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని అడిగారు. రెవెన్యూ మంత్రిగా పొంగులేటి ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. హైడ్రా పంపించి, కాంపౌండ్ వాల్ కూలగొట్టి, ఆక్రమణలను కూల్చి రేవంత్‌రెడ్డి సర్కార్ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని హరీశ్‌రావు సవాల్ విసిరారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బాంబులు తుస్సుమన్నాయని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. మా మంత్రి కంపెనీలో జరిగిన అవినీతిని మా అధికారులే గుర్తుపట్టారని అసెంబ్లీలో సీఎం చెప్పారు. అనుమతులు లేకుండా నడుపుతున్నారని రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు అధికారులు నోటీసులు ఇచ్చారు. అంటే సీఎం చెప్పింది తప్పా.. మంత్రి పొంగులేటి చెప్పింది తప్పా.. అదేంటో తెలియాలన్నారు. నాలుగు శాఖల అధికారులు మూడుసార్లు నోటీసులు ఇచ్చారు. నీ కంపెనీకి మైన్ లేదని అసెంబ్లీలో ఎందుకు చెప్పలేదు. సీఎం తప్పు చెప్పారని మంత్రి పొంగులేటి ఎందుకు చెప్పలేదు. నువ్వు పొంగులేటి కాదు.. పొంగులూటీ అని దుయ్యబట్టారు. రెండున్నరేళ్లుగా ఎందుకు భూమి ని స్వాధీనం చేసుకోలేదు. ప్రభుత్వ భూమి అయితే స్వాధీనం చేసుకోకుండా హైడ్రా ఏం చేస్తుంది. పేదల ఇళ్లపైకేనా హైడ్రా వెళ్తుందని హరీశ్ ప్రశ్నించారు.

## గోదావరి పుష్కరాల్లో ప్రత్యేక సదుపాయాలు

- పుష్కరాల ఏర్పాట్లపై సి.ఎస్ సమీక్ష



**హైదాబాద్,ఏప్రిల్ 9** రానున్న గోదావరి నదీ పుష్కరాలకు హాజరయ్యే భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఆదేశించారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై గురువారం సచివాలయంలో సమావేశం జరిగింది. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంత రావు, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, నిజామాబాద్ కందకుర్తి నుండి బాసర, భద్రాచలం వరకు 8 జిల్లాల్లో గోదావరి నదీ పరివాహక ప్రాంతం ఉందని, ఈ జిల్లాల్లో పుష్కర స్నానాలకై పెద్ద సంఖ్యలో ప్రజానీకం వచ్చే అవకాశం ఉన్నందున పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ పుష్కర ఏర్పాట్లపై ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రిగారు తగు సూచనలు చేశారని, వారి ఆదేశాలకు అనుగుణంగా పుష్కర ఏర్పాట్లపై తగు ప్రతిపాదనలను రూపొందించి, గోదావరి పుష్కరాలపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీకి సమర్పించాలని సూచించారు. పుష్కర ఏర్పాట్లపై చేపట్టాల్సిన పనులపై ఇప్పటికే నియమించిన ఈ.ఎన్.సి.లు, చీఫ్ ఇంజనీర్ల కమిటీ ప్రతిపాదిత పుష్కర పనులను పరిశీలించాలని సూచించారు.

## శంషాబాద్‌లో భారీగా డ్రగ్స్ స్వాధీనం

**హైదరాబాద్,ఏప్రిల్ 9 :** గంజాయి, డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నప్పటికీ డ్రగ్స్ దందాకు అడ్డుకట్ట పడటం లేదు. ఈగల్ టీం, పోలీసులు నిర్వహిస్తున్న తనిఖీల్లో తరచూ డ్రగ్స్ పట్టుబడుతూనే ఉన్నాయి. శంషాబాద్ ఎయిర్ పోర్టులో మరోసారి భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు కస్టమ్స్ అధికారులు. గురువారం శంషాబాద్ ఎయిర్ పోర్టులో రూ. 4.6 కోట్ల విలువ చేసే 13.2 కిలోల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకాక్ నుంచి థాయ్ ఎయిర్ వేస్ ఫ్లైట్ లో వచ్చిన ప్రయాణికుడి బ్యాగ్ తనిఖీ చేయగా గాంజా లభ్యమైనట్లు తెలిపారు అధికారులు. అతడి నుంచి 13.2 కిలోల హైడ్రోఫోనిక్ గాంజా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు అధికారులు. ప్రయాణికుడితో పాటు డ్రగ్స్ నెట్వర్క్ నిర్వహిస్తున్న మరో నిందితుడిని కూడా అరెస్ట్ చేసినట్లు తెలిపారు కస్టమ్స్ అధికారులు. 2025-26 సంవత్సరంలో మొత్తం 160 కిలోల హైడ్రోఫోనిక్ గంజా స్వాధీనం చేసుకొని 30 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు కస్టమ్స్ అధికారులు.

## వరి కొనుగోలు మరో 2 నెలలు పెంచాలి

### - కేంద్రానికి మంత్రి ఉత్తమ్ లేఖ



**హైదరాబాద్,ఏప్రిల్ 9 :** వరి కొనుగోలు సమస్యలపై కేంద్ర ప్రభుత్వానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖ రాసారు. ఈ సీజన్‌లో మరో రెండు నెలల గడువు పెంచాలని కోరారు. రబి 2024-25కు 5 లక్ష మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ టార్గెట్ పెట్టాలని..ఎఫ్‌సీఐ రా రైస్ టార్గెట్ తగ్గించాలని సూచించారు మంత్రి ఉత్తమ్. 8.45 లక్ష మెట్రిక్ టన్నుల రైస్ డెలివరీ ఇంకా పెండింగ్ ఉందని.. ఇప్పటికే గడువు ముగిసిన క్రమంలో మరో 60 రోజులు గడువు పెంచాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఐదు శాతం బ్రోకెన్స్‌తో బాయిల్డ్ రైస్ సరఫరాకు మిల్లర్ల అంగీకారం తెలిపినట్లు పేర్కొన్నారు. 2025-26కు బాయిల్డ్ రైస్ టార్గెట్ 20 నుంచి 40 ఒ.ఓలకు పెంచాలని డిమాండ్ చేశారు. పెరిగిన ఉత్పత్తికి సరిపడా టార్గెట్లు లేవని రాష్ట్రం ఆందోళనలో ఉందని అన్నారు. కేంద్రం టార్గెట్లు తగ్గించడంతో నిల్వలు పెరుగుతున్నాయని.. రైతులకు భరోసా కల్పించేందుకు నిరంతర కొనుగోలు అవసరం ఉందని.. అదనపు ప్యాడీతో రాష్ట్రంపై భారీ ఆర్థిక భారం పడుతుందని పేర్కొన్నారు. మరో 2 నెలల గడువు పెంచాలని కోరారు.

## వ్యతిరేక వార్తలు వస్తే దాడులు చేయడం సరికాదు

(మొదటి పేజీ తరువాయి)

నాయుడు వ్యాఖ్యానించారు. అలాగే వాటికి ఖండనలు ఇచ్చి తమ నిరసనలు తెలప వచ్చన్నారు. అలా కాకుండా మీడియాపై భౌతిక దాడులకు పాల్పడటం మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు. మీడియా స్వేచ్ఛకు విఘాతం కల్పించే చర్యలకు పాల్పడటం ఏ రాజకీయ పార్టీలకైనా తగదని అన్నారు. పత్రికా స్వేచ్ఛపై భౌతిక దాడులకు పాల్పడితే ఏ రాజకీయ పార్టీ అయినా సరే ఆ చర్యలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. గురువారం చిత్తూరులోని ఎస్వీ సావిత్రమ్మ ప్రభుత్వ మహిళ కళాశాల స్నాతకోత్సవానికి వెంకయ్య నాయుడు హాజరయ్యారు. కళాశాల ఆవరణలో చిత్తూరు మాజీ ఎంపీ చంగల్రాయ నాయుడు సహకారంతో నూతనంగా నిర్మించిన మహిళ వసతి భవనానికి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడారు. మాతృభాషను మరిస్తే అమ్మను మరిచినట్లేనని వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు.

## సోషల్ మీడియా పోస్టింగ్‌లపై హైకోర్టు ఆగ్రహం

**అమరావతి,ఏప్రిల్ 9 :** సామాజిక మాధ్యమాల పోస్టింగ్‌లపై ఏపీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 2029లో మీరు చేసే విధ్వంసం కోసం ఎదురు చూస్తున్నట్లు ఫ్లెక్సీలు పెడతారా? అంటూ ఘాటుగా ప్రశ్నించింది. ఇలాంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారంటే ఎంత ధైర్యం ఉండాలని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎవరిని విధ్వంసం చేస్తారు.. రాష్ట్రాన్నా? రాష్ట్ర ప్రజలనా? అని ప్రశ్నించింది. సీఎంను అవమానించడ మంటే 5 కోట్ల ఆంధ్రులను అవమానించడం కాదా? వ్యక్తిగతంగా, కుటుంబ సభ్యులను అవమానించేలా మాట్లాడుతారా? అవమానించేలా మాట్లాడే హక్కు, పోస్టులు పెట్టే అధికారం ఎవరిచ్చారు అన ఇప్రశ్నించింది. వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదు. పోలీసులు కఠిన చర్యలు తీసుకుని ఉంటే ఇలాంటి పరిస్థితి పునరావృతం అయ్యేదే కాదు. కోర్టులు, చట్టమంటే భయం కలిగేలా పోలీసుల చర్యలు ఉండాలి. పోలీసులు కఠిన ంగా ఉంటే 2024 తర్వాత కూడా పోస్టులు పెట్టే ధైర్యం ఎలా వస్తోంది? అభ్యంతరకర పోస్టుల కేసులను డీల్ చేయడంలో పోలీసులు విఫలమయ్యారని ఏపీ హైకోర్టు ఆక్షేపించింది. వైకాపా సోషల్ మీడియా పూర్వ ఇన్‌ఛార్జ్ సజ్జల భార్గవ్‌రెడ్డి పిటిషన్‌పై హైకోర్టు విచారించింది. ఈ కేసులో హైకో ర్టులో వాదనలు ముగిశాయి. తీర్పును రిజర్వ్ చేస్తూ ఉన్నత న్యాయస్థానం నిర్ణయం తీసుకుంది.

## సెల్ఫీ పిచ్చి ముగ్గురు యువతుల ప్రాణాలు తీసింది

(మొదటి పేజీ తరువాయి)

అల్లూరి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. అనంతగిరి మండలం మూలగుమ్మిలో సెల్ఫీ దిగుతూ నలుగురు బాలికలు జలపాతంలో పడిపోయారు. ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో బాలిక అంజలి పరిస్థితి విషమంగా ఉంది. బాలికను అనంతగిరి మండలం లుంగపర్తి ఆసుపత్రికి తరలించారు. మృతులు త్రిష (17), రత్నకుమారి (16), పవిత్ర (16)ను హుకుంపేట మండలం జుంబువలస వాసులుగా స్థానికులు గుర్తించారు. ఇటీవలే వీరంతా ఇంటర్మీడియట్ పరీక్షలు రాశారు. సెల్ఫీ పిచ్చి వీరిని ప్రమాదంలోకి నెట్టేసింది. తాజాగా అల్లూరి జిల్లాలోనూ ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. సెల్ఫీ సరదా ముగ్గురు యువతుల ప్రాణాలను బలిగొంది. అనంతగిరి మండలం వాలాసి పంచాయతీ మల్లంగుమి గ్రామ సమీపంలో ఉన్న జలపాతం వద్ద నలుగురు యువతులు సరదాగా సెల్ఫీలు తీసుకుంటున్నారు. ఇంతలోనే ప్రమాదవశాత్తు జలపాతంలో పడిపోయారు. వారిలో ముగ్గురు అమ్మాయిలు మృతి చెందగా... మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. ముగ్గురమ్మాయిలు జలపాతం సమీపంలో నిలిచి ఉండగా.. మరొక అమ్మాయి సెల్ఫీ తీస్తుండగా ప్రమాదం జరిగింది. వెంటనే అప్రమత్తమైన స్థానికులు నలుగురు అమ్మాయిలను రక్షించేందుకు ప్రయత్నించారు. కానీ అప్పటికే ముగ్గురు యువతులు మరణించారు. ఓ యువతిని రక్షించి ఆస్పత్రికి తరలించగా.. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతులు బూర్జ పంచాయతీ జంబు వలస గ్రామానికి చెందిన త్రిష, పవిత్ర, రత్నకుమారిగా గుర్తించారు. అంజలి అనే మరో యువతి ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. యువతుల మృతితో జంబు వలస గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సామూహిక అత్యాచారం..యువతి హత్య

(మొదటి పేజీ తరువాయి)

పాల్పడ్డారు. తమ కుమార్తె(21)పై బుధవారం రాత్రి రావూరు తండాకి చెందిన నలుగురు అత్యాచారం చేశారని యువతి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఆ తర్వాత అత్యంత పాశవికంగా ఆమెను చిత్రహింసలకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆమెను ఉరి వేసి చంపేశారని బాధిత కుటుంబం ఆరోపిస్తోంది. బాధితురాలు తీవ్ర రక్త స్రావంతో మృతిచెందిందని కుటుంబసభ్యులు చెబుతున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు వర్ధన్నపేటలో మార్చురీ ఎదుట జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నాకు దిగారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## జూన్ 2నుంచి స్కూల్ విద్యార్థులకు అల్పాహారం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ తీసుకువస్తున్నామని.. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం జరుగుతోందన్నారు. మధిరలో రహదారుల నిర్మాణం జరుగుతోందని చెప్పారు. కట్టలేరు ప్రాజెక్టు పనులను శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు.

## జీవన్‌రెడ్డిని కాంగ్రెస్ అన్నివిధాల ఆదరించింది

(మొదటి పేజీ తరువాయి)

కానీ విమర్శలకు కూడా ఓ హద్దు ఉండాలని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై వస్తున్న ఆరోపణలపై మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. పొంగులేటి అవినీతిపై ఆధారాలు ఉంటే చర్చకు రావాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఆధారాలు చూపిస్తే చర్యలు తప్పకుండా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆధారాలు ఉంటే పట్టుకొని గాంధీ భవన్‌లో చర్చకు రావాలని సవాల్ విసిరారు. బట్ట కాల్చి మీద వేస్తామంటే కుదరదని హెచ్చరించారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో అప్పటి మంత్రులు చాలా దోచుకున్నారని ఆరోపించారు. జేబులు నింపుకొని ఈరోజు తమ మంత్రులపై విమర్శలు చేస్తారా? అని ఆగ్రహించారు. ఆనాటి దోపిడీ గురించి కేసీఆర్ కూతురు కవిత చెబుతోందన్నారు. కేసీఆర్ హయాంలో నాసిరకం ప్రాజెక్టులు కట్టి డబ్బులు దోచుకున్నారని మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

## తల్లిదండ్రులను చూసుకునే బాధ్యత పిల్లలదే

(మొదటి పేజీ తరువాయి)

అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, పాలిచ్చే తల్లులకు అందించే పౌష్టికాహార పంపిణీని కచ్చితంగా పర్యవేక్షించేందుకు స్మార్ట్ ఫోన్లు రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేశామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన యాప్ ద్వారా లబ్దిదారుల వివరాలు, ఆహార పంపిణీ వివరాలు నమోదు చేసి పారదర్శకత పెంచుతామని చెప్పుకొచ్చారు. ఆరేళ్లలోపు పిల్లలు, గర్భిణులు, బాలింతల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడం తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

తెలుగు గళం
సామాన్యుల గుండె చప్పుడు జాతీయ తెలుగు దినపత్రిక
శుక్రవారం,
ఏప్రిల్ 10 2026



# రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి!

**- నేడు గంట రవికుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం**

**-ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ**






**తెలుగు గళం న్యూస్ వరంగల్, ఏప్రిల్ 09**
సత్యం గ్రూప్స్ ఫౌండర్, భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం (ఏప్రిల్ 10) శివనగర్‌లోని వారి స్వగృహంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు, అలాగే అత్యవసర చికిత్సలో ఉన్న రోగులకు రక్తం అందించి వారి ప్రాణాలను కాపాడటమేనని తెలిపారు. ఈ సందర్భంగా గంట రవికుమార్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ మాట్లాడుతూ, శ్రేయోభిలాషులు, అభిమానులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం తమ సామాజిక బాధ్యతను చాటుకోవాలని కోరారు.

# ప్రభుత్వ భూమికి హద్దులు నాటాలి: సిపిఎం నేత రాపర్తి సోమయ్య డిమాండ్



**తెలుగు గళం న్యూస్ జఫర్ గడ్, ఏప్రిల్ 9**
జఫర్ గడ్ శివారులోని సర్వే నెంబర్ 223లో ఉన్న ప్రభుత్వ భూమికి వెంటనే హద్దులు ఏర్పాటు చేసి రక్షించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో కూడా పలుమార్లు తహసీల్దార్లకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వ భూమికి హద్దులు ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు వ్యక్తుల ఆక్రమణకు గురికాకముందే ప్రభుత్వం చొరవ తీసుకుని భూమికి హద్దులు నిర్ణయించాలని కోరారు. లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో నిరుపేదలకు గుడిసెలు వేసి భూమిని పంచుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, కమిటీ సభ్యులు కాట సుధాకర్, ఉప సర్పంచ్ గంగరాజు, నక్క యాకయ్య, గబ్బెట కొమురయ్య, ఆకోజు పవన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి -- రాష్ట్ర ప్రభుత్వానికి ఐద్వా డిమాండ్

**తెలుగు గళం న్యూస్, నల్గొండ -- ఏప్రిల్ 09**
రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని తక్షణమే అమలు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. స్థానిక దొడ్డి కొమరయ్య భవనంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో మహిళలకు ప్రతీ నెల ?2500 ఆర్థిక సహాయం అందిస్తామని ఇచ్చిన హామీ ఇప్పటివరకు అమలు కాలేదని విమర్శించారు. అలాగే మహిళా విద్యార్థులకు స్కూటీలు, ల్యాప్‌టాప్‌లు అందజేస్తామని, కళ్యాణ లక్ష్మి పథకంలో ?1 లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పిన వాగ్దానాలు కూడా అమలు చేయలేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మహిళలను మోసం చేసిందని ఆమె తీవ్రంగా విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ సబ్సిడీ ధరలను పెంచిందని, వెంటనే వాటిని తగ్గించాలని డిమాండ్ చేశారు. అలాగే పార్లమెంట్‌లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించే మహిళా బిల్లును ఆమోదించి అమలు చేయాలని కోరారు. ఉపాధి హామీ చట్టం అమలులో లోపాలు ఉన్నాయని పేర్కొంటూ, గ్రామీణ ప్రాంతాల్లో 100 రోజుల పని హామీ సక్రమంగా అమలు కావడం లేదన్నారు. పనిచేసినా సరైన కూలి అందక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఉపాధి హామీ పథకానికి తగిన నిధులు కేటాయించి, 200 పని దినాలు మరియు రోజుకు ?600 కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇటీవల పంపిణీ చేసిన బతుకమ్మ చీరలు నల్గొండ పట్టణంలో సక్రమంగా అందలేదని విమర్శిస్తూ, ప్రతి అర్హ మహిళకు చీరలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళల సమస్యల పరిష్కారం కోసం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, జిట్టా సరోజ, జిల్లా ఆఫీస్ బేరర్లు, ఎస్కే సుల్తానా, జిల్లా కమిటీ సభ్యులు బాబు, రోజు, ఇందిరా, అరుణ, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.




# సముద్రాల గ్రామంలో బదిలీ అయిన పంచాయతీ కార్యదర్శి నరేష్‌కు ఘన సన్మానం



**తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్ ఏప్రిల్ 09**
జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం సముద్రాల గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేసి ప్రజలకు విశేష సేవలు అందించిన నరేష్ ఇతర గ్రామానికి బదిలీ కావడంతో గ్రామంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బత్తుల యాదగిరి, ఉప సర్పంచ్ గుండె మాధవి, వార్డ్ సభ్యులు గుండె లక్ష్మణ్, నాగరాజు, లావణ్య, రజిత, మానస, యశోద, దివ్య పాల్గొని నరేష్ కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నరేష్ గ్రామ అభివృద్ధికి విశేషంగా కృషి చేసి ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. ఆయన అందించిన సేవలు గ్రామానికి ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. కొత్త స్థానంలో కూడా అదే నిబద్ధతతో పనిచేసి మరింత మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు.

# అంగన్వాడీల సేవలు వెలకట్టలేనివి: వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

**- అంగన్వాడి టీచర్‌లకు స్మార్ట్‌ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ డాక్టర్ కావ్య**








**తెలుగు గళం న్యూస్ హన్మకొండ ఏప్రిల్ 09**
హన్మకొండ జిల్లా మడికొండలోని మా గార్డెన్స్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ కార్యక్రమానికి శాసనసభ్యులు కేఆర్ నాగరాజు తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, అంగన్వాడీ కార్యకర్తల సేవలు సమాజానికి అమూల్యమైన వని, వారి అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. అంగన్వాడి టీచర్‌లు చిన్నారుల పోషణ, గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. గర్భం దాల్చినప్పటి నుంచి మహిళలకు పోషకాహారం అందించడంతో పాటు పుట్టిన చిన్నారుల ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక విద్యలో వారు అంకితభావంతో పనిచేస్తున్నారని అన్నారు. స్మార్ట్‌ఫోన్ల పంపిణీతో ప్రభుత్వ పథకాల అమలు మరింత వేగవంతమవుతుందని, సమాచారం లబ్ధిదారులకు సులభంగా చేరుతుందని పేర్కొన్నారు. డిజిటల్ సాంకేతికత వినియోగంతో అంగన్వాడి సేవలు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మారుతాయని అభిప్రాయపడ్డారు. పిల్లల మానసిక స్థితిని గుర్తించడం, వారి అభివృద్ధిని పర్యవేక్షించడం కూడా అంగన్వాడి టీచర్‌ల బాధ్యతలో భాగమని తెలిపారు. ఆటిజం వంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా సరైన వైద్యం అందించవచ్చని, ఇందులోపాత్ర ముఖ్యమని వివరించారు. మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని పేర్కొంటూ, ప్రతి మహిళ ఆరు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యవంతమవుతుందని అన్నారు. అంగన్వాడి వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మహిళల సాధికారతకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఎంపీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామ్ రెడ్డి, డిడబ్ల్యుఓ విశ్వజ, సిడిపిఓ ప్రజాప్రతినిధులు అంగన్వాడీ టీచర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్టిజన్ కార్మికుల సమ్మెకు ధర్మసమాజ్ పార్టీ మద్దతు

**- డిమాండ్లు వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వానికి హెచ్చరిక**



**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**
భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న ఆర్టిజన్ కార్మికుల సమ్మెకు ధర్మసమాజ్ పార్టీ బీసీ, ఎస్సీ, ఎస్టీ జిల్లా కమిటీ తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు సమ్మె స్థలాన్ని సందర్శించి కార్మికులతో సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకుడు కొత్తూరు రవీందర్ మాట్లాడుతూ, ఆర్టిజన్ కార్మికులు చేస్తున్న డిమాండ్లు న్యాయసమ్మతమైనవని, వాటిని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గతంలో కరెంట్ ఉద్యోగులను మోసం చేసి ఆర్టిజన్ కార్మికులుగా మార్చడం వల్ల వారి సమస్యలు మరింత పెరిగాయని విమర్శించారు. ఈ సమస్యలు విస్తరించి తెలంగాణ ప్రజల సమస్యగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని, ధర్మసమాజ్ పార్టీ తరఫున కార్మికులతో కలిసి ఎలాంటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటామని స్పష్టం చేశారు. కార్మికుల న్యాయమైన హక్కుల కోసం తమ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగపండ్ల రాజయ్య యాదవ్, కొయ్యడ రమేష్, రేణిగుంట్ల మహేష్, మహేందర్, శీలపాక హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# కేబుల్ టీవీ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి

**- ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి వినతి**



**తెలుగు గళం న్యూస్ హైదరాబాద్, ఏప్రిల్ 09**

రాష్ట్రంలో కేబుల్ టీవీ న్యూస్ ఛానళ్లలో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ డిమాండ్ చేశారు. గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విరహత్ అలీ మాట్లాడుతూ కేబుల్ టీవీ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ముఖ్యంగా అక్రిడేషన్ సౌకర్యం లేకపోవడం వల్ల వారు వృత్తిపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. అందువల్ల కేబుల్ టీవీ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ సదుపాయం కల్పించాలని కోరారు. కేబుల్ టీవీ న్యూస్ ఛానల్ జేఏసీ కన్వీనర్లు బి. నరసింహ చారి, డా. పొదిల వెంకట్, విద్యాసాగర్, పాషా మహేష్ కుమార్, రంజిత్, భానుప్రసాద్ తదితరులు మాట్లాడుతూ వార్తల సేకరణలో అనేక అవరోధాలు ఎదురవుతున్నాయని తెలిపారు. అలాగే ఛానల్ ప్రసారం నిర్వహిస్తున్న నెట్వర్క్ ఆపరేటర్ల నుంచి ఆర్థిక సమస్యలు కూడా ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో 12 మందికి, జిల్లా స్థాయిలో ప్రతి జిల్లాకు నలుగురికి చొప్పున పాత విధానంలోనే అక్రిడేషన్లు మంజూరు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ వినతిపై స్పందించిన ప్రెస్ అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి కేబుల్ టీవీ జర్నలిస్టుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు జేఏసీ నాయకులు తెలిపారు.

# ఉప్పరపల్లె ప్రజలకు గ్రామంలోనే రేషన్ బియ్యం పంపిణీ -- సర్పంచ్ హామీ నెరవేర్పు

**వేలేరు తెలుగు గళం ఏప్రిల్ 9:**

సర్పంచ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వేలేరు గ్రామపంచాయతీ పరిధిలోని ఆవాస ప్రాంతమైన ఉప్పరపల్లె గ్రామ ప్రజలకు గ్రామంలోనే రేషన్ బియ్యం అందించే కార్యక్రమాన్ని సర్పంచ్ బిల్లా యాదగిరి ప్రారంభించారు. ఇప్పటి వరకు ఉప్పరపల్లె ప్రజలు రేషన్ బియ్యం కోసం వేలేరు గ్రామానికి వెళ్లాల్సి రావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన సర్పంచ్ వెంటనే స్పందించి ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో గ్రామంలోనే రేషన్ బియ్యం పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఉప్పరపల్లె గ్రామ ప్రజలకు రేషన్ బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ బిల్లా యాదగిరి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ఉప్పరపల్లె ప్రజలకు ఆసరా పింఛన్లు



మరియు రేషన్ బియ్యం గ్రామంలోనే అందించేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రజలకు అవసరమైన సౌకర్యాలు అందించడమే తమ లక్ష్యమని అన్నారు. ఇక రానున్న రోజుల్లో ఉప్పరపల్లె గ్రామానికి బస్సు సౌకర్యాన్ని కల్పించడమే కాకుండా, సీసీ రహదారులు, కాలువల నిర్మాణ పనులు కూడా చేపడతామని సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కృపా సాగర్, లక్ష్మీనారాయణ, గ్రామ పెద్దలు రాజయ్య, చంద్రమౌగిళి, రాజయ్యతో పాటు ఉప్పరపల్లె గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మక్కల కొనుగోలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం

**- అసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల మక్కలు పండించిన రైతులు రోడ్ల పైన అరిగోస పడుతున్నారు**

**- మక్కల కొనుగోలు కేంద్రాలను వెంటనే పెంచాలి**

**- పాకాల ఆయకట్టు కిందా రైతుల వరిపొలాలు ఎండిపోతున్నా స్థానిక ఎమ్మెల్యే గాని అధికారులు గానీ పట్టించుకోకపోవడం విడ్డూరం**

**- ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ**



**తెలుగు గళం న్యూస్ నర్సంపేట ఏప్రిల్ // 9**

నర్సంపేట నియోజకవర్గ పరిధిలో 70 వేల ఎకరాలకు పైగా రైతులు ఈ యాసంగిలో మక్కాజొన్నా సాగు చేయడం జరిగింది. మొక్కజొన్న సాగు విస్తీర్ణం సంబంధించి వ్యవసాయ అధికారుల దగ్గర స్పష్టమైన లెక్కలు ఉన్నప్పటికీ మొక్కల దిగుబడికి అనుగుణంగా పంట కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుంది. పాకాల సరస్సులో గోదావరి నీళ్లు సరిపడా ఉన్నప్పటికీ రైతులకు సాగునీటిని అందించడంలో స్థానిక ఎమ్మెల్యే ,అధికారులు పూర్తిగా విఫలమైనారు. అరకొరగా ముక్కలూ కొనుగోలు. చేస్తున్నా ప్రభుత్వం ఒక్క మక్కజొన్నా రైతుకు కూడా డబ్బులు చెల్లించలేదు. ప్రభుత్వం మక్కల కేంద్రాలను సరిపడ ఏర్పాటు చేయడంలో మరియు మక్కలను కొనడంలో పూర్తిగా విఫలమైంది. మక్కల కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం నామమాత్రంగా ప్రారంభించిది. మక్కలకు బోనస్ అన్నారు. ఇప్పుడు దాని ఊసే లేదు. కనీసం మక్కలు కొనె పరిస్థితి కరువు అయింది. ఈ రాష్ట్రంలో మక్కలు పండిచిన రైతులకు మక్క కొనుగోల్లను ఆలస్యం చేసారు. మక్కలకు బోనస్ అన్నారు. ఇప్పుడు దాని ఊసే లేదు. కనీసం మక్కలు కొనె పరిస్థితి కరువు అయింది. రూ. 2400 మద్దతు ధర ఉన్న మొక్కజొన్నను ప్రయివేట్ వ్యక్తులకు రూ. 1700-1800కే రైతులు అమ్ముకుంటున్నరు. గతంలో కెసిఆర్ ముందు చూపుతో రైతుల కోసం ఏ ఇబ్బంది లేకుండా నీళ్లు, రైతుబంధు, కొనుగోళ్ళ సెంటర్లు ఏర్పాటు చేస్తే ఈ ప్రభుత్వం రైతుల పాలిట శాపం లా తయారైంది. ఇప్పటికైనా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రలేచి అన్ని గ్రామాల్లో మక్కల కొనుగోలు సెంటర్లు ప్రారంభించాలి నియోజకవర్గ వ్యాప్తంగా ఒకటి రెండు కొనుగోలు కేంద్రాలను మాత్రమే ప్రారంభించి చేతులు దులుపుకోవాలని చూస్తుంది ప్రభుత్వం అసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల మక్కలు పండించిన రైతులు రోడ్ల పైన అరిగోస పడుతున్నారు. మండల కేంద్రాలలో మార్కెట్లలో మాత్రమే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం వలన రైతులకు మక్కలు అమ్ముకోవడం చాలా అసౌకర్యంగా మారింది. వాతావరణ శాఖ వారు వర్షాలు ఉన్నవి అని హెచ్చరిస్తున్నారు కావున తక్షణమే కొనుగోలు కేంద్రాలను పెంచి ప్రభుత్వం మక్కలను కొనుగోలు చేయాలి. లేని పక్షంలో రైతులకు మద్దతుగా నిరసన, ధర్నా కార్యక్రమాలు చేపడతాం దీనికి ఈ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుంది అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నియోజకవర్గ కోఆర్డినేటర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ ఎంపీపీ,మాజీ జడ్పీటీసీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు, సర్పంచులు క్లస్టర్ బాధ్యులు మండల పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ మాజీ ఎంపిటిసి గ్రామ పార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘాల పాల్గొన్నారు.

# స్టేషన్ ఘనపూర్ లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించిన 14వ వార్డు కౌన్సిలర్ పెసరు కృష్ణవేణి సారయ్య



**తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 09**

స్టేషన్ ఘనపూర్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 14వ వార్డు కౌన్సిలర్ పెసరు కృష్ణవేణి సారయ్య చలివేంద్రానికి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కృష్ణవేణి మాట్లాడుతూ, వేసవి కాలంలో గ్రామాల నుంచి మండలానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా లయన్స్ క్లబ్ ఏర్పాటు చేసిన చలివేంద్రం ఎంతో ఉపయోగకరమని అన్నారు. మండలంలోని మరిన్ని ప్రదేశాల్లో కూడా ఇలాంటి చలివేంద్రాలు ఏర్పాటు చేస్తే ప్రజలకు మరింత ఉపశమనం కలుగుతుందని సూచించారు. ప్రజల సేవలో భాగంగా లయన్స్ క్లబ్ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో జాన్ బన్నీ, డాక్టర్ మాది రెడ్డి కరుణాకర్ రెడ్డి, గౌరిశెట్టి అనిల్, ఆమంచ మధు, దస్తగిరి, మహంకాళి రవీందర్, కిరణ్, పులి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి- -టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దయాసాగర్

**- అక్రిడిటేషన్లు,ఇండ్ల స్థలాలు,హెల్త్ కార్డుల కోసం సమిష్టిగా పోరాడాలి**



**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా కమిటీ సమావేశంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై కీలక చర్చ జరిగింది. జిల్లా అధ్యక్షుడు ఎర్రం సతీష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి బి. దయాసాగర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దయాసాగర్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు జీతభత్యాలు లేకుండా, 24 గంటలు నిరంతరం పనిచేస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. అయినప్పటికీ జర్నలిస్టులు ఆర్థికంగా ఎదగలేకపోతున్నారని,ఆరోగ్య భద్రత లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు మరణించినప్పుడు వారి కుటుంబాలకు మీడియా అకాడమీ నుంచి కేవలం రూ.1 లక్ష మాత్రమే అందజేస్తున్నారని, దీనిని రూ.5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే మృత జర్నలిస్టు భార్యకు ప్రస్తుతం ఇస్తున్న రూ.3 వేల పింఛన్‌ను రూ.5 వేలుగా పెంచాలని కోరారు. ప్రభుత్వాలు జారీ చేసిన హెల్త్ కార్డులు సరిగా పనిచేయడం లేదని, పని ఒత్తిడి కారణంగా జర్నలిస్టులు అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు, గృహాలు, హెల్త్ కార్డులు, రిటైర్డ్ జర్నలిస్టులకు పింఛన్లు, మహిళా జర్నలిస్టులకు రాత్రి సమయంలో రవాణా సౌకర్యం వంటి సమస్యలు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, వీటి పరిష్కారానికి టిడబ్ల్యూజేఎఫ్ నిరంతరం కృషి చేస్తోందని చెప్పారు. ప్రభుత్వం, ముఖ్యమంత్రి, మంత్రులు, కలెక్టర్ల దృష్టికి ఈ సమస్యలను తీసుకెళ్తూ వినతిపత్రాలు సమర్పిస్తున్నామని తెలిపారు. భూపాలపల్లి జిల్లాలో జర్నలిస్టుల పిల్లలకు కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ఫీజు రాయితీలు ఇవ్వడం లేదని, అలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కమిటీ సభ్యులు యూనియన్ నియమ నిబంధనలకు లోబడి బాధ్యతతో పని చేయాలని, స్థానిక జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని సూచించారు. సమిష్టిగా పనిచేస్తూ హక్కుల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ 2026 నూతన డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుజ్జ సారేశ్వరరావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు కొలుగూరి సంజీవరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చింతల కుమార్ యాదవ్, గాదె రమేష్, రొంటాల శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు ములకల లక్ష్మారెడ్డి, కోశాధికారి మండల రాంబాబు, జాయింట్ సెక్రటరీ టి. దుర్గయ్య, సలహాదారు రమేష్, తెలంగాణ బ్రాడ్‌కాస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ప్రవీణ్ కుమార్, కార్యదర్శి కమలాకర్, కోశాధికారి భాస్కర్, మీడియా కన్వీనర్ పుల్ల సృజన్, జిల్లా కమిటీ సభ్యులు రమేష్, రహీం పాషా, గోవర్ధన్, తోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అంకమ్మ తిరునాలలో భక్తి సందడి.. అన్నదానంలో వేలాది మందికి ప్రసాదం"



**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రిల్ 09(తెలుగుగళం)న్యూస్:** సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలశీలో గల వెన్నచేడు వెంకటాపురం గ్రామంలో అంకమ్మ తిరునాల మహోత్సవం భక్తి శ్రద్ధల నడుమ వైభవంగా జరిగింది. తిరునాల సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. గ్రామం నలుమూలల నుంచి, పరిసర ప్రాంతాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులతో ప్రాంతం కిక్కిరిసిపోయింది. అంకమ్మ తల్లిని దర్శించుకునేందుకు భక్తులు తెల్లవారుజామున నుంచే బారులు తీరగా, ఆలయ పరిసరాలు జాతర వాతావరణాన్ని తలపించాయి. భక్తులకు అన్నప్రసాదం అందించేందుకు ఏర్పాటు చేసిన అన్నదాన శిబిరం వద్ద సందడి నెలకొంది. నిర్వాహకులు శ్రద్ధగా ఏర్పాట్లు చేయడంతో వేలాది మంది భక్తులు సాఫీగా ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో: సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల సోమిరెడ్డి, జంగా శ్రీనివాసరెడ్డి, చిలుకూరి సత్యనారాయణరెడ్డి, గొర్ల శ్రీనివాస్ రెడ్డి, మొగలిపువ్వు శ్రీనివాసరావు, కోంద్రు కృష్ణారావు, చిల్లపల్లి శేఖర్, చల్లారి మురళి, బండి వెంకటరెడ్డి, సాయి లక్ష్మీనారాయణ, కరెంటు శేఖర్, గద్దల వెంకటేశ్వరరావు, పాలంకి సోమయ్య, భీమిరెడ్డి నాగిరెడ్డి, సూరిబాబు, కృష్ణ, వెదుళ్ల శ్రీను, బాలకృష్ణ, గొర్ల సుబ్బారెడ్డి, పుచ్చకాయల పుల్లారెడ్డి తదితర నాయకులు పాల్గొని భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. భక్తుల రద్దీతో వెంకటాపురం గ్రామం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. అన్నదాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంపై గ్రామస్తులు, నిర్వాహకులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# 'ప్రశ్నించే గొంతుకలపై ఉక్కుపాదం'

**కారేపల్లి, ఏప్రిల్ 09 :** పాలకులను ప్రశ్నించే గొంతుకలపై బీజేపీ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ సింగరేణి మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, ఖమ్మం డివిజన్ కార్యవర్గ సభ్యుడు గుగులోతు తేజ నాయక్ విమర్శించారు. గురువారం కారేపల్లిలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావుపై ఎన్ఐఏ దేశద్రోహం కేసు పెట్టి ఈ నెల 22న విచారణకు రావాలని నోటీస్ ఇవ్వటం సిగ్గుచేటైన విషయమన్నారు. బీజేపీ తన రహస్య ఎజెండా అయిన కమ్యూనిస్టుల అణచివేత విధానాలను అమలు చేస్తుందన్నారు. రాజ్యాంగ సంస్థలను బీజేపీ తన జేబుసంస్థలుగా మార్చుకోని ప్రజల హక్కుల కోసం గొంతెత్తున్న వారిపై దేశద్రోహం కేసులు మోపుతూ నిరంకుశత్వంను ప్రదర్శిస్తుందన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన అనేకమంది, మేధావులను ప్రజా నాయకులను విప్లవకారులను జర్నలిస్టులను, హత్యలను చేయించడం జైళ్లల్లో పెట్టడం బిజెపి ప్రభుత్వానికి రివాజుగా మారిందన్నారు. మోదీ ప్రభుత్వం పద్ధతిని మార్చుకోకపోతే దేశ వ్యాప్తంగా ఆందోళనకు చేయటం జరుగుతుందన్నారు. పోటు రంగారావు పై మీద మోపి విచారణకు రమ్మనే, తప్పుడు నోటీసులను ఉప సంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ నాయకులు రావుల నాగేశ్వరావు, పుల్లకాని సత్తిరెడ్డి, ధరావత్ సక్రు నాయక్, భూక్య నాగరాజు, గుగులోతు లచ్చు, రాము పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు స్థానికంగా పనులు కల్పించాలి'





**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రిల్ 09(తెలుగుగళం) న్యూస్:** ఉపాధి హామీ కూలీలకు గ్రామాల వద్దనే పనులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి జాజిరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సత్తుపల్లి మండలం తాళ్లమడ, రామనగరం గ్రామపంచాయతీలలోని జాబ్ కార్డు దారులందరికీ ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.గురువారం వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో తాళ్లమడ, రామనగరం గ్రామాలలో ఉపాధి కూలీలతో కలిసి బేతుపల్లి పంట కాలువను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా పనులు లేక కూలీలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, దీంతో ఆటో చార్జీల రూపంలో అదనపు భారం పడుతోందని తెలిపారు.బేతుపల్లి పంట కాలువలో చెత్త పేరుకుపోవడంతో వ్యవసాయ భూములకు నీరు సక్రమంగా అందడం లేదని, రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కాలువలో పిచ్చి మొక్కలు తొలగించి పూడిక తీయడం ద్వారా భూములకు నీరు సరిగా చేరేలా చేయవచ్చన్నారు. అలాగే ఈ పనుల ద్వారా కూలీలకు 20--25 రోజులపాటు ఉపాధి కల్పించవచ్చని వివరించారు.రామనగరం, తాళ్లమడ, బేతుపల్లి గ్రామాల ఉపాధి కూలీలు ప్రస్తుతం పనులేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గ్రామాల్లోనే పనులు కల్పించాలని కోరారు.ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాలకు వ్యతిరేకంగా కూలీలు పోరాడాలని పిలుపునిచ్చారు. కొత్త జాబ్ కార్డులు మంజూరు చేయడం, పని కోరిన వెంటనే ఉపాధి కల్పించడం, భూమిలేని వ్యవసాయ కార్మికులకు భరోసా కల్పించడం వంటి అంశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో: సంఘం నాయకులు కువ్వారపు లక్ష్మణరావు, సాదు పున్నమయ్య, కొలికపోగు జగపతిరావు, ఓబిళ్లనేని రామారావు, మంచాల వెంకటేశ్వరరావు, అయినంపూడి లక్ష్మి, తడికమళ్ళ నాగమ్మ, నాగళ్ళ భారతి, దర్శనం బాయమ్మ, బుద్ధుల శిరోమణి తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి: సిఐటియు"





**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రిల్ 09(తెలుగుగళం)న్యూస్:** ప్రైవేట్ పాఠశాలల బస్ డ్రైవర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు డిమాండ్ చేసింది. ఈ మేరకు సత్తుపల్లి ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల సంఘం అధ్యక్షుడు పసుపులేటి నాగేశ్వరావుకు డ్రైవర్ల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సిఐటియు ఆధ్వర్యంలో అందజేశారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు కొలికపోగు సర్వేశ్వరరావు మాట్లాడుతూ, చాలా కాలంగా ప్రైవేట్ పాఠశాలల బస్ డ్రైవర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు చెల్లించాలని, ప్రతి డ్రైవర్‌కు సంవత్సరానికి రెండు జతల యూనిఫాం ఇవ్వాలని డిమాండ్ చేశారు.అలాగే ఉద్యోగులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, ప్రతి బస్సులో క్లీనర్‌ను నియమించాలని కోరారు. ఏడాది పొడవునా సరిపడా వేతనం చెల్లించడంతో పాటు ప్రతినెల కనీసం ఒక సెలవు ఇవ్వాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. వినతిపత్రంపై యాజమాన్యం సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చింది. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు--ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

**అర్హులైన రైతులకు భూ హక్కు పత్రాలు--అధికారులతో సమీక్ష సమావేశం**





**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**
భూపాలపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు,చెరువుల పరిరక్షణతో పాటు భూ సమస్యల పరిష్కారంపై ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కీలక ఆదేశాలు జారీ చేశారు.గురువారం ఐడీఓసి కార్యాలయంలో రెవెన్యూ, అటవీ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, సింగరేణి తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలాల వారీగా అనేక సంవత్సరాలుగా సాగుచేస్తున్నప్పటికీ భూ హక్కు పత్రాలు లేని భూముల వివరాలను తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు.అర్హులైన రైతులను గుర్తించి సమగ్ర సర్వే నిర్వహించి వారికి భూ హక్కు పత్రాలు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.భూములను సాగుచేస్తున్న రైతులకు హక్కు పత్రాలు లేకపోవడం వల్ల పంట రుణాలు, రైతు భీమా, రైతు భరోసా వంటి ప్రభుత్వ పథకాలు అందక ఆర్థికంగా నష్టపోతున్నారని ఆయన పేర్కొన్నారు.భూ భారతి మరియు సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని సూచిస్తూ,నిజమైన రైతులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.ప్రభుత్వ భూములను కాపాడటంతో పాటు అర్హులకు ఇండ్ల స్థలాలు,పట్టాలు పంపిణీ చేయాలని,మిగిలిన భూములను సోలార్ ప్రాజెక్టులు,పరిశ్రమల స్థాపనకు వినియోగించాలని సూచించారు.ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సర్వే ప్రక్రియను వేగవంతం చేయడానికి లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని సూచించారు .నిర్ణయించిన గడువులో సర్వే పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓకు ఆదేశించారు.అటవీ భూముల సమస్యల పరిష్కారానికి సంయుక్త సర్వే నిర్వహించి హద్దులను ఖచ్చితంగా నిర్ణయించాలని తెలిపారు.గ్రామసభల ద్వారా సాగుచేస్తున్న రైతుల వివరాలను వెల్లడించి అభ్యంతరాలను పరిష్కరించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, ఆర్డీఓ హరికృష్ణ,తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెనుబల్లిలో 108 అంబులెన్స్‌పై సమగ్ర తనిఖీ"



**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రియల్08(తెలుగుగళం)న్యూస్:**ఖమ్మంజిల్లా సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని పెనుబల్లి మండలంలోని 108 అంబులెన్స్‌పై హైదరాబాద్‌లోని జీవీకే ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సేవా కేంద్ర కార్యాలయం నుంచి వచ్చిన ఆడిటర్లు సమగ్ర తనిఖీ నిర్వహించారు. ఆడిటర్లు ఫకీరు దాస్, వెంకటేశ్వర్లు అంబులెన్స్‌లో ఉన్న పరికరాల పనితీరు, మందుల నిల్వలు, వాటి గడువు తేదీలు, నిర్వహణ రికార్డులను సవివరంగా పరిశీలించారు.అలాగే సిబ్బంది విధి నిర్వహణ, సేవల నాణ్యతపై కూడా సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా అత్యవసర వైద్య సాంకేతిక నిపుణుడు బన్నే రమేష్, వాహన చోదకుడు షేక్ సైదా సేవలను పరిశీలించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా 108 సేవల నిర్వాహకుడు అవులూరి దుర్గాప్రసాద్, మూడు జిల్లాలను పర్యవేక్షిస్తున్న కార్యక్రమ నిర్వాహకుడు షేక్ నజీరుద్దీన్ పాల్గొన్నారు. అధికారులు సేవలను మరింత మెరుగుపరచాలని సూచించారు.

# ఎయిడ్స్‌పై అవగాహన సమాజ రక్షణకు కీలకం- -ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

**- భూపాలపల్లిలో అవగాహన ర్యాలీ నిర్వహణ**

**--ప్రజల్లో చైతన్యం పెంపుపై దృష్టి**







**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**
భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఎయిడ్స్‌పై అవగాహన కల్పించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టబడింది.డా.బి.ఆర్.అంబేద్కర్ స్టేడియం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు జరిగిన ఈ ర్యాలీని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కలిసి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనా రాయణరావు మాట్లాడుతూ,ఎయిడ్స్ వంటి వ్యాధుల నివారణకు అవగాహన ఎంతో అవసరమని పేర్కొన్నారు.వ్యాధి గురించి సరైన సమాచారం తెలుసుకోవడం ద్వారా మాత్రమే రక్షణ సాధ్యమవుతుందని, అపోహలు, భయాలను దూరం చేసుకోవచ్చని తెలిపారు. సురక్షిత జీవన విధానాన్ని అనుసరించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని సూచించారు.ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉందని, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పులు తీసుకువస్తాయని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ,ఎయిడ్స్ వంటి ప్రాణాంతక వ్యాధులపై ప్రజల్లో సరైన అవగాహన కల్పించడం అత్యంత అవసరమని తెలిపారు.వ్యాధి వ్యాప్తి మార్గాలు,నివారణ చర్యలు ప్రతి ఒక్కరికీ తెలిసి ఉండాలని, బాధితుల పట్ల వివక్ష చూపకుండా సమానత్వంతో వ్యవహరించాలని సూచించారు. ఈ ర్యాలీ ద్వారా వ్యాధి నివారణపై ప్రజల్లో చైతన్యం పెంపొందించడమే లక్ష్యమని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్,మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు,ఆశా కార్యకర్తలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**- దశదిన కర్మలో పాల్గొని అండగా నిలిచిన బీఆర్ఎస్ యూత్ నాయకులు**



**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి పలిమెల** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలం సర్వాయిపేట గ్రామానికి చెందిన కల్లురి సంజీవ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నేపథ్యంలో,ఆయన కుటుంబానికి బీఆర్ఎస్ పలిమేల మండల యూత్ అధ్యక్షుడు లంగారి రవీందర్ ఆర్థిక సహాయం అందించారు.గురువారం నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమానికి హాజరైన రవీందర్,మృతుడి భార్య శ్రావణి మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తనవంతు సహాయంగా 50 కిలోల బియ్యం మరియు రూ.5,000 నగదును అందజేశారు. కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని,అవసరమైన సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు.మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సప్పిడి యేసయ్య, అనపర్తి కిష్టాస్వామి, కల్లురి వెంకట్, దుర్గం నల్లగొండ, కుమ్మరి మహేష్, కాటేల రాజశేఖర్, ఎర్కరి అర్జయ్య, సప్పిడి అశోక్, ఎల్లూరి చంద్రయ్య, రొక్కాలి అశోక్, తిప్పనపల్లి రవీందర్, కల్లురి సాగర్, కుమ్మరి బాపు, తిప్పనపల్లి రాజు పాల్గొన్నారు.

శుక్రవారం,
ఏప్రిల్ 10 2026

తెలుగు గళం
సామాన్యుల గుండె చప్పుడు జాతీయ తెలుగు దినపత్రిక





# ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో కొనసాగించాలి : ఏలూరి శ్రీనివాసరావు

## హోమియోపతీ వైద్యం -- సంపూర్ణ ఆరోగ్యానికి ప్రకృతి సిద్ధమైన మార్గం

**- ప్రపంచ హోమియోపతీ దినోత్సవం సందర్భంగా తెలుగు గళం దినపత్రిక ప్రత్యేకం**




**న్యూస్ డెస్క్, ఏప్రిల్ 09**
ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 10న "ప్రపంచ హోమియోపతీ దినోత్సవం"ను ఘనంగా నిర్వహిస్తున్నారు.హోమియోపతీ వైద్య విధానం పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించడం, ఈ రంగంలో అందుతున్న సేవలను గుర్తించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం. హోమియోపతీ వైద్య విధానం స్థాపకుడు డాక్టర్ క్రిస్టియన్ ఫ్రెడరిక్ శామ్యూల్ హానిమాన్ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. 1755లో జర్మనీలో జన్మించిన హానిమన్, తన కాలంలో అమలులో ఉన్న కఠినమైన వైద్య విధానాల వల్ల రోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించి, వారికి హాని కలగకుండా ఉండే సున్నితమైన చికిత్సా విధానాన్ని అన్వేషించారు.ఈ పరిశోధనల ఫలితంగా "హోమియోపతీ" అనే ప్రత్యామ్నాయ వైద్య విధానం అభివృద్ధి చెందింది. రెండు వందల సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన ఈ విధానం ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో ప్రాచుర్యం పొందింది.హోమియోపతీ వైద్యం కొన్ని ప్రధాన సూత్రాలపై ఆధారపడి పనిచేస్తుంది.ముఖ్యంగా "సమరూప లక్షణాల సిద్ధాంతం" ఇందులో కీలకం. ఒక ఆరోగ్యవంతుడిలో ఒక పదార్థం కలిగించే లక్షణాలను, అదే పదార్థాన్ని సూక్ష్మ మోతాదులో ఇచ్చి రోగిలోని లక్షణాలను తగ్గించవచ్చనే భావన దీనికి ఆధారం.అదేవిధంగా "అల్ప మోతాదు" సూత్రం ప్రకారం మందులను అతి తక్కువ మోతాదులో ఇవ్వడం ద్వారా దుష్ప్రభావాలను తగ్గించవచ్చని భావిస్తారు."వ్యక్తీకరణ" అనే మరో ముఖ్య సూత్రం ప్రకారం, వ్యాధిని కాకుండా రోగిని కేంద్రంగా తీసుకుని చికిత్స అందించడం ఈ విధానంలో ప్రత్యేకతగా చెప్పబడుతోంది.హోమియోపతీ వైద్య విధానం "ఆర్గనాన్ ఆఫ్ మెడిసిన్", "మెటీరియా మెడికా", "మయాజమ్స్" వంటి గ్రంథాల ఆధారంగా అభివృద్ధి చెందింది. ఈ సిద్ధాంతాలను సులభంగా అర్థం చేసుకునేందుకు ప్రముఖ హోమియోపతీ వైద్యుడు జెమ్స్ టైలర్ కెంట్ రచనలు కూడా ఎంతో ఉపయోగకరంగా భావించబడుతున్నాయి.ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న అనారోగ్య సమస్యల నేపథ్యంలో హోమియోపతీ వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యం లభిస్తోంది. అలెర్జీలు, ఆస్తమా, కీళ్ల నొప్పులు, చర్మ సమస్యలు, మైగ్రేన్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల్లో ఉపశమనం కలిగించగలదని వైద్యులు చెబుతున్నారు. అదనంగా, ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ వంటి మానసిక సమస్యల్లో కూడా హోమియోపతీ సహాయకంగా ఉండగలదని అభిప్రాయపడుతున్నారు.పసిపిల్లల నుంచి వృద్ధుల వరకు, గర్భిణీ స్త్రీలకు కూడా ఈ వైద్య విధానం సురక్షితమని భావించడం వల్ల ప్రజల్లో దీనిపై విశ్వాసం పెరుగుతోంది.అలాగే కొన్ని సందర్భాల్లో శస్త్రచికిత్స అవసరాన్ని తగ్గించడంలో కూడా ఇది సహాయపడుతుందని నిపుణులు సూచిస్తున్నారు.చాలామంది హోమియోపతీ నెమ్మదిగా పనిచేస్తుందని భావించినప్పటికీ, జ్వరం, జలుబు వంటి తక్షణ సమస్యలలో వేగంగా ఫలితాలు కనిపించవచ్చని వైద్యులు చెబుతున్నారు.వ్యాధి స్వభావాన్ని బట్టి చికిత్స ఫలితాలు మారుతాయని వారు వివరిస్తున్నారు.ప్రపంచవ్యాప్తంగా హోమియోపతీకి అత్యధిక ఆదరణ ఉన్న దేశాల్లో భారతదేశం ఒకటి. కేంద్ర ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ ఆయుష్ ద్వారా ఈ వైద్య విధానాన్ని ప్రోత్సహిస్తోంది. అలాగే సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతీ ఆధ్వర్యంలో పలు పరిశోధనలు కొనసాగుతున్నాయి.అయితే, హోమియోపతీ వైద్యంపై కొన్ని విమర్శలు కూడా ఉన్నాయి. ఆధునిక శాస్త్రీయ దృక్పథంలో చూస్తే, ఇందులో ఉపయోగించే మందుల్లో క్రియాశీల పదార్థం చాలా తక్కువగా ఉండటం వల్ల, దాని ప్రభావంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి.అయినప్పటికీ, ఈ విధానంతో ఉపశమనం పొందిన అనుభవాలు దీనికి ప్రజాదరణను కొనసాగిస్తున్నాయి. ప్రపంచ హోమియోపతీ దినోత్సవం సందర్భంగా, ఈ ప్రకృతి సిద్ధమైన వైద్య విధానంపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించడం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. "వైద్యం అనేది కేవలం రోగాన్ని తగ్గించడం కాదు; వ్యక్తిని సంపూర్ణంగా ఆరోగ్యవంతుడిగా మార్చడం" అనే లక్ష్యంతో హోమియోపతీ వైద్యం ముందుకు సాగుతోంది.

## అంగన్‌వాడీ టీచర్‌ను చెట్టుకు కట్టేసిన ఘటన

**- సంగారెడ్డి జిల్లాలో కలకలం**

**తెలుగు గళం న్యూస్ సంగారెడ్డి ఏప్రిల్ 09**



సంగారెడ్డి జిల్లా దామరగిద్ద గ్రామంలో అమానుష ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్‌ను గ్రామస్తులు చెట్టుకు తాళ్లతో కట్టి అవమానించిన సంఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది.స్థానిక సమాచారం ప్రకారం, హెచ్‌బీఎం ఫైనాన్స్ పేరుతో గ్రామంలోని పలువురి వద్ద డబ్బులు సేకరించిన అంగన్‌వాడీ టీచర్ వసంత కుమారి భర్త ప్రభాకర్ అనంతరం పరారయ్యాడు.దీంతో మోసపోయిన గ్రామస్తులు ఆగ్రహానికి గురై, వసంత కుమారిని చెట్టుకు కట్టి నిరసన తెలిపారు.ఈ ఘటనలో బాధితురాలిపై ప్రజలు దాడి చేయడంతో పాటు, ప్రజా సమక్షంలో అవమానించారని సమాచారం. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే గ్రామానికి చేరుకుని ఆమెను విడిపించి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.పరారీలో ఉన్న ప్రభాకర్‌ను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు గాలిస్తున్నట్లు సమాచారం.







**తెలుగు గళం న్యూస్, ఖమ్మం పట్టణం / ఏప్రిల్ 10, ఖమ్మం జిల్లా :**
భద్రాచలంలోని ఐదు గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలని కోరుతూ భద్రాచలం లో ఏప్రిల్ 13 వ తేదీన టీజీఈజేఏసీ అధ్యర్యములో 'అభ్యర్థన సదస్సు. టీజీఈజేఏసీ రాష్ట్ర సెక్రటరీ జనరల్, టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ భద్రాచలం దక్షిణ అయోధ్యగా పిలువబడే భద్రాచలం పుణ్యక్షేత్రం మరియు దాని పరి పరిసర ప్రాంతాల అభివృద్ధిని కాంక్షిస్తూ, గతంలో ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన ఐదు గ్రామ పంచాయతీలను (పురుషోత్తపట్నం, గుండాల పిచ్చికలపాడు, ఎటపాక, కన్నాయిగూడెం మరియు పిచ్చికలపాడు) తిరిగి తెలంగాణలో విలీనం చేయాలని టీజీఈ జేఏసీ (టిజిఇ జెఎసి) కోరుతున్నది.ఈ నేపథ్యంలో, ఈ నెల 13వ తేదీ, సోమవారం (ఏకాదశి) నాడు భద్రాచలంలోని పాత ఆర్ అండ్ బి బిల్డింగ్ మైదానంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు భారీ లిలి"అభ్యర్థన సదస్సు" అన్ని ఉద్యోగ సంఘాలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, ఎ ే ం ద ్ వ ర ల చ ే నిర్వహించబడుతుంది. ప్రస్తుతం ఈ ఐదు పంచాయతీల ప్రజలు వైద్య, రెవెన్యూ మరియు ఇతర ప్రభుత్వ సేవల కోసం వందలాది కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ కార్యాలయాలకు వెళ్లాల్సి వస్తోంది. భద్రాచలం పట్టణానికి ఆనుకుని ఉన్న ఈ గ్రామాలు విలీనమైతేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని తెలియజేశారు, ఈ సదస్సుకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, మంత్రులు (తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, భట్టి విక్రమార్క ), ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు ప్రజా సంఘాల ప్రతినిధులు హాజరుకానున్నారని,

ఉద్యమంలో జర్నలిస్టులు, ఉద్యోగులు ఏ విధంగా పోరాడారో, అదే స్ఫూర్తితో ఈ విలీనం కోసం కూడా పోరాడాలని ఇది కేవలం రాజకీయ అంశం కాదు, భద్రాద్రి రామయ్య భూములను కాపాడుకోవడం మరియు స్థానిక ప్రజల సౌకర్యం కోసం చేస్తున్న సామాజిక బాధ్యత అని,

కేంద్ర ప్రభుత్వం మరియు ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సానుకూలంగా స్పందించి, శాస్త్రీయంగా ఈ ఐదు పంచాయతీలను తెలంగాణలో కలిపేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. యావత్తు ఖమ్మం జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు అందరూ ప్రజా ప్రతినిధులని ప్రజలని ప్రజా సంఘాలని ఉద్యమ సంఘాలని విద్యార్థి సంఘాలని జర్నలిస్టుల్ని ప్రొఫెషనల్స్ అందరిని కూడా మేము ఉద్యోగ సంఘాలుగా సమన్వయం చేయడానికి ఒక దండకి దారం ఎలా ఉంటుందో అలా పని చేసేవాళ్ళమే. మీరు ముందు ఉండి నడిపియాలి ఈ ఐదు పంచాయతీలు కూడా వస్తేనే సంపూర్ణమైన ఉమ్మడి ఖమ్మం జిల్లా భద్రాద్రి రాము రామాలయం డెవలప్ కావాలన్నా తెలంగాణ భవిష్యత్తు తూర్పు దిశగా పెరగాలన్న ఈ ఐదు గ్రామ పంచాయతీల కీలకం. ఈ ఐదు గ్రామ పంచాయతీలు కూడా సరైన రహదారులు గాని విద్యా వైద్య సౌకర్యాలు గాని ఇవన్నీ ఇబ్బందులు ఉన్నాయి వీటి పరిష్కారానికి ఈ ఐదు గ్రామాలను తెలంగాణలో కలపాలన్నారు. ఈ అభ్యర్థన సదస్సును విజయవంతం చేయవలసిందిగా అఖిల పక్ష నాయకులను, విద్యార్థి, ఉద్యోగ, ప్రజా సంఘాలను మరియు జర్నలిస్టు మిత్రులను ఉమ్మడి ఖమ్మం జిల్లా టీజీఈజేఏసీ సాదరంగా ఆహ్వానిస్తోందని తెలియజేశారు అనంతరం ఈ కార్యక్రమంలో భద్రాద్రి పునరేగీకరణ విస్తృతస్థాయి అఖిలపక్ష సమావేశ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీజీఈజెఎసి ఖమ్మం జిల్లా చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు, టీజీవో జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరావు, కార్యదర్శి మోదుగు వేలాద్రి, టిఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్, రెవిన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తుంబూరు సునీల్ రెడ్డి, టీజీవో అసోసియేట్ అధ్యక్షులు మల్లెల రవీంద్ర ప్రసాద్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరావు పిఆర్టియు జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్, పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సుబ్బయ్య,హెడ్ మాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వీరాస్వామి, టీపీటీఫ్ కార్యదర్శి వెంగలరావు,యుటిఎఫ్ అధ్యక్షలు రంజాన్ , టిఆర్టియు అధ్యక్ష కార్యదర్శులు శేఖర్, ఫోర్త్ క్లాస్ అసోసియేషన్ బాధ్యులు బిక్కు, వెంకటరమణ, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ విజయకుమార్, మున్సిపల్ అసోసియేషన్ సుధాకర్ బుర్రి వెంకటేశ్వర్లు, హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వీరస్వామి, హెచ్ డబ్ల్యు ఎస్ అధ్యక్షులు రుక్మారావు, జూనియర్ లెక్చరర్ అసోసియేషన్ కొప్పిశెట్టి సురేష్, పెన్షనర్స్ అసోసియేషన్ వేణు, ఔట్సోర్సింగ్ అసోసియేషన్ బుర్రి వినోద్ కుమార్, మార్కెటింగ్ అసోసియేషన్ ఆంజనేయులు, మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అస్లాం, సయ్యద్ జిలాని, టీజీవో నాయకులు సూరంపల్లి రాంబాబు, తాజుద్దీన్, గోపాలకృష్ణ కృష్ణార్జున తిరుమ తిరావు, టీఎన్జీఓస్ మహిళా విభాగం చైర్ పర్సన్ మృదుల, నాయకులు తాళ్లూరి శ్రీకాంత్, ఎర్రమళ్ళ శ్రీనివాసరావు,కోణార్, విక్కిర్యాల శ్రీనివాస్, జెడ్ ఎస్ జైపాల్ మల్లోజు వెంకన్న , పొట్ట పెంజర రామయ్య, కెవి రమణ రవికుమార్ తాళ్లూరు చంద్ర శేఖర్, గుడిపూడి శ్రీనివాస్, ఎంవీ వీరయ్య, దుర్గాప్రసాద్, రమణ యాదవ్, ఎర్రమల శ్రీనివాస్ చంద్రశేఖర్ గౌడ్, గజ్జల మృదుల ఎర్ర రమేష్, అజ్మత్ బెగ్, గఫూర్, లింగం సురేష్ , టీజీవో, టీఎన్జీవో, ఉపాధ్యాయ, అధ్యాపక, పెన్షనర్స్, కాంట్రాక్ట్ అవు ట్సోర్సింగ్,ఉద్యోగులుసకలఉద్యోగులుకార్యక్రమంలో పాల్గొన్నారు

## పలు గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఆరంభం"

**ప్రారంభించిన వ్య సా మా చైర్మన్ దోమ ఆనంద్ బాబు"**







**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రియల్09(తెలుగుగళం)న్యూస్:** సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలశీలో గల చౌడవరం తండా,కల్లూరు గూడెం,వెంకటాపురం గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ దోమ ఆనంద్ బాబు కంతాలకు రిబ్బన్ లు కటింగ్ చేసి తుకాలు ఘనంగా ప్రారంభించారు.రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో: సర్పంచ్ బర్మావత్ రాము,ఉప సర్పంచ్ గూగులోతు సత్యం, భూక్యా నాగులు,బీసీ సెల్ నాయకులు కోట సత్యనారా యణ,చిన్న వెంకటేశ్వరరావు, పవన్,నర్సారెడ్డి, చెన్నారెడ్డి,సురేష్ రెడ్డి,రవి,జానకి,నాగమణి, వేంసూరు సర్పంచ్ మహమ్మద్ ఫక్రుద్దీన్,చంటి,ఐకెపి ఏపీఎం సుబ్బారావు,సీసీ కృష్ణ,షబ్బీర్,జ ంగా శ్రీనివాస్ రెడ్డి,పుచ్చకాయల సోమిరెడ్డి,కల్లూరుగూడెం సర్పంచ్ వసంతలక్ష్మీ,ఉప సర్పంచ్ మధు,బండి శ్రీనివాసరెడ్డి, రామిరెడ్డి,లక్ష్మారెడ్డి, పురం రమేష్,రామస్వామి, భూషణం,భాస్కరరెడ్డి,వెంకట రామారావు,అచ్చరావు, కోట నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సీఎస్కే, కేకేఆర్, ముంబై.. దిగ్గజ జట్ల పరిస్థితి అగమ్యగోచరం.



ఐపీఎల్ 2026 సీజన్ రసవత్తరంగా సాగుతోంది. గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరిగిన నరాలు తెగే ఉత్కంఠ పోరులో గుజరాత్ కేవలం ఒక్క పరుగు తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ తర్వాత పాయింట్ల పట్టికలో సమీకరణాలు ఆసక్తికరంగా మారాయి. ఓడిపోయినా ఢిల్లీ తన స్థానాన్ని పదిలం చేసుకోగా, గెలిచిన గుజరాత్ ఒక మెట్టు పైకి ఎగబాకింది. అదే సమయంలో ఐపీఎల్ చరిత్రలో అత్యంత విజయవంతమైన జట్లు ఈ సీజన్లో అట్టడుగున పడి ఉండటం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది.

**ఓడినా తగ్గని ఢిల్లీ క్రేజ్**

గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ ఒక పరుగు తేడాతో ఓటమి పాలైంది. ఈ ఓటమితో ఢిల్లీ ఒక వింతైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. ఐపీఎల్ చరిత్రలో అత్యధికంగా 4 సార్లు ఒక్క పరుగు తేడాతో ఓడిపోయిన జట్టుగా ఢిల్లీ నిలిచింది. ఇంతకుముందు ఈ రికార్డు రాజస్థాన్ రాయల్స్ (3 సార్లు) పేరిట ఉండేది. అయితే, ఈ ఓటమి ఢిల్లీ పాయింట్ల స్థానాన్ని మార్చలేకపోయింది. నెట్ రన్ రేట్ మెరుగ్గా ఉండటంతో ఢిల్లీ ఇప్పటికీ పాయింట్ల పట్టికలో 4వ స్థానంలోనే కొనసాగుతోంది.

**టాప్-3 లో ఎవరెవరు?**

ఐపీఎల్ 2026 పాయింట్ల పట్టికలో రాజస్థాన్ రాయల్స్ తన అగ్రస్థానాన్ని పదిలం చేసుకుంది. ఆ తర్వాత పంజాబ్ కింగ్స్ రెండో స్థానంలో, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (=జదీ) మూడో స్థానంలో స్థిరంగా కొనసాగుతున్నాయి. గుజరాత్ టైటాన్స్ ఈ మ్యాచ్‌లో సాధించిన విజయంతో ఒక స్థానాన్ని మెరుగుపరుచుకుంది. గతంలో 7వ స్థానంలో ఉన్న గుజరాత్, ఇప్పుడు 6వ స్థానానికి చేరుకుంది. ఢిల్లీకి ఇది 3 మ్యాచ్‌ల్లో మొదటి ఓటమి కాగా, గుజరాత్‌కు ఇది 3 మ్యాచ్‌ల్లో మొదటి విజయం.


**చాంపియన్ జట్ల దారుణ పరిస్థితి**

ఈ సీజన్లో అందరినీ షాక్‌కు గురిచేస్తున్న విషయం ఏమిటంటే.. ఐపీఎల్ లో అత్యంత విజయవంతమైన జట్లు అట్టడుగున ఉండటం. ఐదుసార్లు చాంపియన్‌గా నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్ (జూఖ) 10వ స్థానంలో ఉంది. కోల్‌కతా నైట్ రైడర్స్ (ఖఖ=) 9వ స్థానంలో, ముంబై ఇండియన్స్ 8వ స్థానంలో ఉన్నాయి. చెన్నై, కోల్‌కతా జట్లు ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ ఓడిపోయి కనీసం ఒక్క పాయింట్ కూడా సాధించలేకపోయాయి. ముంబై ఇండియన్స్ మాత్రం 3 మ్యాచ్‌ల్లో ఒక విజయం సాధించి కాస్త పర్వాలేదనిపిస్తోంది.

**ముందుకు సాగుతున్న పోరు**

లీగ్ దశ ప్రారంభంలోనే పాయింట్ల పట్టికలో ఇలాంటి మార్పులు జరగడం చూస్తుంటే, ప్లేఆఫ్ రేసు చాలా రసవత్తరంగా సాగేలా కనిపిస్తోంది. పెద్ద జట్లు ఫామ్‌లోకి రాకపోతే, ఈసారి కొత్త చాంపియన్‌ను చూసే అవకాశం మెండుగా ఉంది. ఢిల్లీ, గుజరాత్ జట్లు తమ తదుపరి మ్యాచ్‌ల్లో గెలిచి టాప్-3 లోకి రావాలని చూస్తుండగా, దిగ్గజ జట్లు తమ ఉనికిని కాపాడుకోవడానికి పోరాడాల్సి వస్తోంది.

# ఐపీఎల్ చరిత్రలోనే అద్భుతం.. ఒక్క ఇన్నింగ్స్‌లో రెండుసార్లు బ్యాటింగ్ చేసిన డేవిడ్ మిల్లర్



ఐపీఎల్ 2026 సీజన్‌లో అభిమానులకు అసలైన మజా లభిస్తోంది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్ మధ్య జరిగిన మ్యాచ్ నరాలు తెగే ఉత్కంఠను పంచింది. అయితే ఈ మ్యాచ్‌లో అందరినీ ఆశ్చర్యపరిచిన విషయం గుజరాత్ బ్యాటర్ డేవిడ్ మిల్లర్ రిటర్న్. ఒక్క మ్యాచ్‌లోనే రెండుసార్లు బ్యాటింగ్‌కు వచ్చి మిల్లర్ రికార్డు సృష్టించాడు. చివరి బంతి వరకు ఉత్కంఠగా సాగిన ఈ పోరులో గుజరాత్ కేవలం 1 పరుగు తేడాతో విజయం సాధించింది.గుజరాత్ టైటాన్స్ ఇన్నింగ్స్ జరుగుతున్నప్పుడు 13వ ఓవర్లో ఒక వింత సంఘటన చోటు చేసుకుంది. ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్ సమయంలో ఫీల్డింగ్ చేస్తూ డేవిడ్ మిల్లర్ చేతికి తీవ్రంగా గాయమైంది. నొప్పి భరించలేక మిల్లర్ 10 బంతుల్లో 12 పరుగులు చేసిన తర్వాత రిటైర్డ్ హర్ట్?గా వెనుదిరిగాడు. అతని స్థానంలో అక్షర్ పటేల్ క్రీజులోకి వచ్చాడు. అసలహాలిస్తూ) ఒత్తిడిని అధిగమించేలా చేశాడు. చివరికి ఢిల్లీ 8 వికెట్ల నష్టానికి 209 పరుగులే చేయగలిగింది. కేవలం ఒక్క పరుగు తేడాతో గుజరాత్ తన విజయాల ఖాతాను తెరిచింది.ఈ మ్యాచ్ మొత్తానికి మిల్లర్ పోరాటమే హైలైయితే కథ ఇక్కడే ముగియలేదు. 16.4 ఓవర్ల వద్ద ట్రిస్టన్ స్టబ్స్ రన్ అవుట్ కావడంతో గుజరాత్ కష్టాల్లో పడింది. ఆ సమయంలో మిల్లర్ మళ్ళీ బ్యాట్ పట్టుకుని క్రీజులోకి వచ్చాడు. నొప్పిని భరిస్తూనే అద్భుతమైన పోరాట పటిమ కనబరిచాడు. మొత్తం 20 బంతుల్లో 41 పరుగులు చేసి జట్టును పటిష్ట స్థితిలో నిలిపాడు. అతని ఇన్నింగ్స్‌లో సిక్సర్లు, ఫోర్ల వర్షం కురిసింది. ఐపీఎల్ 2026లో ఇలా ఒకే ఇన్నింగ్స్‌లో ఒక ప్లేయర్ రెండుసార్లు బ్యాటింగ్‌కు రావడం ఇదే మొదటిసారి.గుజరాత్ నిర్దేశించిన 211 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్ అద్భుతంగా పోరాడింది. చివరి 2 బంతుల్లో ఢిల్లీ గెలవడానికి కేవలం 2 పరుగులు మాత్రమే అవసరం. అందరూ ఢిల్లీ గెలుస్తుందని భావించారు. కానీ మిల్లర్ ఆఖరి రెండు బంతులను అద్భుతంగా ఆడి (బౌలింగ్ ఎండ్‌లో సలహాలిస్తూ) ఒత్తిడిని అధిగమించేలా చేశాడు. చివరికి ఢిల్లీ 8 వికెట్ల నష్టానికి 209 పరుగులే చేయగలిగింది. కేవలం ఒక్క పరుగు తేడాతో గుజరాత్ తన విజయాల ఖాతాను తెరిచింది.ఈ మ్యాచ్ మొత్తానికి మిల్లర్ పోరాటమే హైలైట్. గాయంతో వెళ్ళిపోయి, మళ్ళీ జట్టు కోసం ప్రాణాలకు తెగించి ఆడటం అభిమానులను కట్టిపడేసింది. ఢిల్లీ గెలుపు అంచున ఉన్నా, అదృష్టం మాత్రం గుజరాత్ వైపు నిలిచింది. మిల్లర్ ఆడిన ఆ మెరుపు ఇన్నింగ్స్ మ్యాచ్ ఫలితాన్ని తలకిందులు చేసింది.

# చెన్నై ఫ్యాన్స్‌కు బ్యాడ్‌న్యూస్.. ధోని రాక మరింత లేట్.. ఎందుకంటే?




ఐపీఎల్ 2026 ప్రారంభమైనప్పటి నుంచి చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఇబ్బందులు పడుతోంది. ఆ జట్టు ఇప్పటికే వరుసగా మూడు మ్యాచ్‌లలో ఓడిపోయి, లీగ్ దశలోనే టోర్నమెంట్ నుంచి నిష్క్రమించే ప్రమాదంలో ఉంది. తదుపరి రౌండ్‌కు అర్హత సాధించాలంటే తమ మిగిలిన అన్ని మ్యాచ్‌లలోనూ తప్పక గెలవాలి.ఇదిలా ఉండగా, జట్టు ఐకాన్, మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ కాలి గాయంతో బాధపడుతున్నాడు. ధోనీ ప్రస్తుతం పునరావాసం పొందుతున్నాడని, మొదటి రెండు వారాల పాటు ఆటకు దూరంగా ఉంటాడని ఫ్రాంచైజీ ఇంతకుముందే ప్రకటించింది. దీని అర్థం ధోనీ కనీసం మూడు మ్యాచ్‌లకు ఆడడు. అయితే, నాలుగో మ్యాచ్‌కు ధోనీ అందుబాటులో ఉంటాడా లేదా అనేది కూడా సందేహాస్పదంగా ఉంది.క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం, ధోనీ ఇంకా గాయం నుంచి కోలుకుంటున్నాడు. పూర్తి ఫిట్‌గా లేడు. అందుకే, ధోనీ చెన్నైలోనే ఉంటున్నాడు. 44 ఏళ్ల ధోనీ ప్రస్తుతం చెన్నైలో తన కుటుంబంతో కలిసి కోలుకుంటున్నాడు. అతను కొన్ని రోజుల క్రితం నెట్స్‌లో బ్యాటింగ్ చేశాడు. అయితే, ధోనీ పూర్తిగా ఫిట్‌గా మారడానికి సమయం పడుతుందని సమాచారం.నివేదికల ప్రకారం, ధోనీ ఫిట్‌గా మారడానికి కనీసం మరో వారం పట్టవచ్చు. దీని ఫలితంగా, ఏప్రిల్ 11, 2026న ఎంఏ చిదంబరం స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరగనున్న స్వదేశీ మ్యాచ్‌లో అతను ఆడే అవకాశం లేదని అంటున్నారు. అదేవిధంగా, ఏప్రిల్ 14న కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరగనున్న మ్యాచ్‌లో కూడా ధోనీ ఆడే అవకాశం తక్కువ.ధోనీ లేకపోవడంతో సీఎస్కే ఈ సీజన్‌ను నిరాశాజనకంగా ప్రారంభించింది. ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ఈ జట్టు ఇంకా ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. జట్టుకు ధోనీ అనుభవం, గోల్స్ చేసే నైపుణ్యాలు ఎంతగానో అవసరం. అంతేకాకుండా, యువ ఆటగాడు డెవాల్డ్ బ్రెవిస్ తొలి మూడు మ్యాచ్‌లకు దూరమయ్యాడు. అయితే అతను కోలుకుంటున్నాడు. తదుపరి మ్యాచ్‌కు అందుబాటులో ఉంటాడని భావిస్తున్నారు.

# పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి బ్యాడ్‌న్యూస్ బిగ్ షాక్ ఇవ్వబోతున్న కేంద్రం




ప్రైవేట్ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం బిగ్ షాక్ ఇవ్వనుందని తెలుస్తోంది. ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్(ఈపీఎఫ్‌వో) ఖాతాదారులకు బ్యాడ్ న్యూస్ అందించనుంది. పీఎఫ్ బ్యాలెన్స్ మొత్తంపై కేంద్ర ప్రభుత్వం వార్షిక వడ్డీ రేటును అందిస్తూ ఉంటుంది. కానీ ఈ సారి వడ్డీ రేటులో కేంద్రం కొత్త పెట్టనుందని తెలుస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి 8.25 శాతం వడ్డీని ప్రకటించింది. కానీ 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఇంకా ఎంత వడ్డీ ఇస్తామనేది ప్రకటించలేదు. త్వరలోనే ఈ వడ్డీ రేట్లను ప్రకటించనుండగా.. ఈ సారి తగ్గించనుందని సమాచారం. త్వరలో జరగనున్న ట్రస్టీల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఇదే జరిగితే పీఎఫ్ అకౌంట్లు ఉన్నవారికి షాక్ అని చెప్పవచ్చు.ఎంత తగ్గించే అవకాశం ఉందంటే..?2025-26 ఆర్థిక సంవత్సరానికి వడ్డీ రేటు 8 నుంచి 8.20 శాతంగా ఉండనుందని తెలుస్తోంది. ప్రస్తుతం వడ్డీ రేటు 8.25 శాతంగా ఉండగా.. ఇందులో కొత్త విధించనున్నారని సమాచారం. ఈపీఎఫ్‌వోకు సంబంధించిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీలు వడ్డీ రేటును నిర్ణయిస్తూ ఉంటాయి. మార్చిలో ఈ ట్రస్టీల సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో వడ్డీ రేట్లను నిర్ణయించి కేంద్ర ఆర్థిక శాఖ ఆమోదానికి పంపుతారు. ఆర్థికశాఖ అనుమతి ఇచ్చిన అనంతరం ఈపీఎఫ్‌వో అధికారికంగా వడ్డీ రేట్ల గురించి ప్రకటన విడుదల చేస్తుంది.పీఎఫ్ వడ్డీ లెక్కింపు ఎలా..?నెలవారీ ప్రాతిపదికన ఈపీఎఫ్ వడ్డీను లెక్కిస్తారు. ప్రతీ ఆర్థిక సంవత్సరం చివరిలో వీటిని జమ చేస్తారు. ఉదాహరణకు వార్షిక వడ్డీ రేటు 8.25 శాతంగా జమ చేస్తారు. యజమాని వాటా 12 శాతం ఉంటే.. నెలవారీ రేటు సుమారు 0.688 శాతంగా ఉంటుంది. ఉద్యోగి బేసిక్ శాలరీ, డీఏలో 12 శాతం ఈపీఎఫ్‌కు జమ చేస్తారు. యజమాని వాటా 12 శాతం విభజించబడింది. ఇందులో 8.33 శాతం ఎంప్లాయిస్ పెన్షన్ స్కీమ్ (జూూా)లో జమ చేస్తారు. ఇది నెలకు గరిష్టంగా రూ. 1,250 వరకు ఉంటుంది. ఇక మిగిలిన 3.67 శాతం ఈపీఎఫ్ ఖాతాకు జమ అవుతుంది. ఇప్పుడు వడ్డీ తగ్గించడం వల్ల పీఎఫ్ సేవింగ్స్‌పై వచ్చే వడ్డీ గత ఏడాది కంటే తక్కువగా వస్తుంది.త్వరలో కొత్త యాప్అటు ఏప్రిల్‌లో ఈపీఎఫ్‌వో కొత్త యాప్ రానుంది. ఈ యాప్‌లో యూపీఐ ద్వారా మనీ విత్ డ్రా చేసుకునే సౌకర్యంతో పాటు పాస్ బుక్ డీటైల్స్ చేసుకోవచ్చు. ఇక క్లెయిమ్స్ చాలా వేగంగా పరిష్కారం అవుతాయి. అలాగే ఉద్యోగులు ఫిర్యాదు చేయడానికి ఆప్షన్ ఉంటుంది. వేగంగా ఫిర్యాదులు పరిష్కరించేలా చర్యలు చేపడతారు. ఈ యాప్‌లో పీఎఫ్ సేవలు అన్నీ ఒకేచోట అందుబాటులో ఉండనున్నియ.

# బ్యాంక్ లోన్ కట్టలేకపోతున్నారా?




సొంత ఇల్లు అనేది ప్రతి ఒక్కరి కల. ఈ కల సాకారం కోసం చాలామంది హోమ్ లోన్ (గృహ రుణం) తీసుకుంటారు. అయితే ఉద్యోగం పోవడం, అనారోగ్యం లేదా ఇతర ఆర్థిక ఇబ్బందుల వల్ల కొన్నిసార్లు జువీ×లు చెల్లించడం కష్టమవుతుంది. అటువంటి పరిస్థితిలో బ్యాంకులు ఎలా స్పందిస్తాయి? మనకున్న మార్గాలేంటి? పూర్తి వివరాలు ఇక్కడ ఉన్నాయి. 1. జువీ×లు ఆగిపోతే ఏం జరుగుతుంది?ఒకటి లేదా రెండు జువీ×లు: ఒకటి రెండు నెలలు చెల్లించకపోతే బ్యాంకులు ఫోన్ కాల్స్ లేదా మెసేజ్‌ల ద్వారా రిమైండర్లు పంపిస్తాయి. కొంత జరిమానా (్రవఙఖ్రీఎ) విధిస్తాయి.వరుసగా మూడు జువీ×లు: మీరు వరుసగా మూడు నెలలు లోన్ కట్టకపోతే, బ్యాంకులు ఆ రుణాన్ని ఫీూా (చీశీఅ-ూవతీటశీతీఎఱఅస్త ూాంంవ -- నిరర్థక ఆస్తి) గా గుర్తిస్తాయి. ఇది ప్రమాదకర సంకేతం.
సిబిల్ స్కోర్: లోన్ కట్టకపోతే మీ సిబిల్ స్కోర్ దారుణంగా పడిపోతుంది. భవిష్యత్తులో మీకు మరెక్కడా అప్పు పుట్టదు. 2. బ్యాంకు తీసుకునే చట్టపరమైన చర్యలు రుణం చెల్లించలేరని బ్యాంకు నిర్ధారణకు వస్తే సర్ఫేసీ చట్టం ప్రకారం చర్యలు చేపడుతుంది. బ్యాంకు మీకు 60 రోజుల గడువుతో చివరి నోటీసు పంపుతుంది. ఆ గడువులోగా బకాయిలు చెల్లించాలి.
ఆస్తి స్వాధీనం: నోటీసు కాల పరిమితి ముగిసిన తర్వాత కూడా స్పందించకపోతే, కోర్టుతో సంబంధం లేకుండానే బ్యాంకు మీ ఆస్తిని స్వాధీనం చేసుకునే హక్కు కలిగి ఉంటుంది.
3. మీ ముందున్న మార్గాలు ఏమిటి?:
పరిస్థితి చేయి దాటకముందే మీరు ఈ క్రింది పద్ధతులను అనుసరించవచ్చు. 60 రోజుల గడువు ఉన్నప్పుడే బ్యాంకు అధికారులను కలిసి మీ ఆర్థిక పరిస్థితిని వివరించండి. జరిమానాతో కొంత సమయం అడగవచ్చు లేదా లోన్ రీస్ట్రక్చరింగ్ (వాయిదాల పెంపు) గురించి మాట్లాడవచ్చు.స్వయంగా విక్రయించడం: బ్యాంకు వేలం వేసే వరకు వేచి చూడకండి. బ్యాంకు వేలంలో తక్కువ ధర వచ్చే అవకాశం ఉంటుంది. మీరే స్వయంగా ఇంటిని అమ్మి, బ్యాంకు అప్పు తీర్చి, మిగిలిన సొమ్మును మీరు ఉంచుకోవడం ఉత్తమం.ఏజెంట్ల తనిఖీ: రికవరీ ఏజెంట్లు మీ ఇంటికి వస్తే భయపడకండి. వారి ఐడి కార్డు మరియు బ్యాంకు అథరైజేషన్ లెటర్ చూపమని అడిగే హక్కు మీకు ఉంది. 4. ఇల్లు వేలం వేస్తే పరిస్థితి ఏంటి?బ్యాంకు మీ ఇంటిని వేలం వేసినప్పుడు, వచ్చిన సొమ్ములో నుంచి మొదట వారి అప్పును (వడ్డీతో సహా) మినహాయించుకుంటుంది. ఒకవేళ అప్పు కంటే ఎక్కువ సొమ్ము మిగిలితే, ఆ మిగిలిన మొత్తాన్ని చట్టప్రకారం కే తిరిగి ఇచ్చేయాలి.ఈఎంఐలు: భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు రాకుండా ఉండాలంటే.. మీ నెలవారీ ఆదాయంలో చూసుకోండి.డౌన్ పేమెంట్: ఇల్లు కొనేటప్పుడే కనీసం 30% నుండి 40% వరకు మీ సొంత డబ్బు (కట్టేలా ప్లాన్ చేయండి. దీనివల్ల లోన్ భారం తగ్గుతుంది.ఎమర్జెన్సీ ఫండ్: కనీసం 6 నెలల జువీ×లకు సరిపడా డబ్బును ఎమర్జెన్సీ ఫండ్‌గా పక్కన పెట్టడం ఉత్తమం.ఇన్సూరెన్స్: హోమ్ లోన్‌తో పాటు తప్పనిసరిగా లోన్ ఇన్సూరెన్స్ లేదా టర్మ్ ఇన్సూరెన్స్ తీసుకోండి. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు కుటుంబం వీధిన పడకుండా ఉంటుంది.అప్పు తీర్చలేకపోవడం నేరం కాదు, అది ఒక ఆర్థిక ఇబ్బంది మాత్రమే. బ్యాంకుల నోటీసులకు భయపడి పారిపోకుండా, వారితో సంప్రదింపులు జరపడమే సరైన పరిష్కారం.

# బంగారం ధరలు మళ్లీ డౌన్



భారతీయ సంస్కృతిలో బంగారం, వెండిలకు ఉన్న ప్రాముఖ్యత అపారం. నిరంతరం పెరుగుతూ సామాన్యులకు దూరమైన ఆభరణాల ధరలు, ఇటీవల భారీగా తగ్గాయి. బంగారం ధర రూ. 1,100, వెండి ధర రూ. 10,000 తగ్గడం కొనుగోలుదారులకు గొప్ప శుభవార్త. ప్రస్తుతం ఆభరణాలు కొనేందుకు లేదా పెట్టుబడి పెట్టేందుకు ఇది మంచి అవకాశంగా నిపుణులు భావిస్తున్నారు. భారతీయ సంస్కృతిలో బంగారానికి ప్రత్యేక స్థానం ఉంది. వివాహాల సమయంలో అయితే బంగారానికి విపరీతమైన డిమాండ్ ఉంటుంది. అందువల్ల ప్రతి సంతోషకరమైన క్షణంలో ప్రతి ఒక్కరూ బంగారం, వెండి ఆభరణాలను కొనుగోలు చేస్తారు, అలాగే ధరిస్తారు. భారతీయ సంస్కృతిలో బంగారానికి ప్రత్యేక స్థానం ఉంది. వివాహాల సమయంలో అయితే బంగారానికి విపరీతమైన డిమాండ్ ఉంటుంది. అందువల్ల ప్రతి సంతోషకరమైన క్షణంలో ప్రతి ఒక్కరూ బంగారం, వెండి ఆభరణాలను కొనుగోలు చేస్తారు, అలాగే ధరిస్తారు.కానీ గత కొన్ని రోజులుగా నిరంతరం పెరుగుతున్న బంగారం ధర అందరికీ అందుబాటులో లేకుండా పోయింది. అయితే తాజాగా బంగారం ధర తగ్గింది. బంగారం కొనాలనుకుంటున్న వారికి ఇది మంచి సమయంగా చెప్పొచ్చు.కానీ గత కొన్ని రోజులుగా నిరంతరం పెరుగుతున్న బంగారం ధర అందరికీ అందుబాటులో లేకుండా పోయింది. అయితే తాజాగా బంగారం ధర తగ్గింది. బంగారం కొనాలనుకుంటున్న వారికి ఇది కొనుగోలు చేస్తారు, అలాగే ధరిస్తారు.కానీ గత కొన్ని రోజులుగా మంచి సమయంగా చెప్పొచ్చు.గత సంవత్సరం నుండి బంగారం, వెండి ధరలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. గతంలో వేల రూపాయలు ఖరీదు చేసే బంగారం ఇప్పుడు లక్షల రూపాయలకు అమ్ముడవుతోంది. అయితే ఇప్పుడు బంగారం ధరలు ఎంత తగ్గాయో తెలుసుకుందాం.. నుండి బంగారం, వెండి ధరలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. గతంలో వేల రూపాయలు ఖరీదు చేసే బంగారం ఇప్పుడు లక్షల రూపాయలకు అమ్ముడవుతోంది. అయితే ఇప్పుడు బంగారం ధరలు ఎంత తగ్గాయో తెలుసుకుందాం.ఞా.. వెండి ధర రూ. 10,000 వరకు తగ్గింది. మార్కెట్లో బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి. బంగారం ధర రూ. 1,100 తగ్గగా.. వెండి ధర రూ. 10,000 వరకు తగ్గింది. ఈ తగ్గుదలతో బంగారం, వెండి ధరలు సామాన్యులకు కాస్త అందుబాటులోకి వచ్చినట్లు భావించాలి. బంగారం ధరలు జీఎస్టీతో సహా రూ. 1 లక్ష 59 వేల 135కి చేరుకున్నాయి. వెండి ధరలు జీఎస్టీతో సహా రూ. 2 లక్షల 52 వేల 350కి చేరుకున్నాయి. ఈ తగ్గుదలతో బంగారం, వెండి ధరలు సామాన్యులకు కాస్త అందుబాటులోకి వచ్చినట్లు భావించాలి. బంగారం ధరలు జీఎస్టీతో సహా రూ. 1 లక్ష 59 వేల 135కి చేరుకున్నాయి. వెండి ధరలు జీఎస్టీతో సహా రూ. 2 లక్షల 52 వేల 350కి చేరుకున్నాయి.

## గత్తర లేపిన ప్రియా ప్రకాష్



ఒక చిన్న కన్నుగీటే సన్నివేశంతో యావత్ భారతదేశాన్ని తనవైపు తిప్పుకుంది కేరళ కుట్టి ప్రియా ప్రకాశ్ వారియర్. ఇంకా చెప్పాలంటే కేవలం ఒక్క రాత్రిలోనే సెలబ్రిటీ హోదాను సొంతం చేసుకుందీ బ్యూటీ. 'ఓరు ఆదర్ లవ్' సినిమాలోని సెకన్ల వ్యవధిలో ఉన్న ఆ వీడియో అప్పట్లో నెట్టింట్లో సంచలనంగా మారింది.ఇక ఈ వీడియో వైరల్ అయిన తర్వాత ప్రియాకు సినిమా అవకాశాలు వరుసపెట్టి క్యూ కట్టాయి. టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు ప్రియాకు ఆఫర్లు వెల్లువెత్తాయి. అయితే ప్రియా మాత్రం ఆచితూచి సినిమాలు ఎంపిక చేసుకుంటోంది. నితిన్ హీరోగా తెరకెక్కిన 'చెక్' సినిమా చేసింది.ఇక ఈ వీడియో వైరల్ అయిన తర్వాత ప్రియాకు సినిమా అవకాశాలు వరుసపెట్టి క్యూ కట్టాయి. టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు ప్రియాకు ఆఫర్లు వెల్లువెత్తాయి. అయితే ప్రియా మాత్రం ఆచితూచి సినిమాలు ఎంపిక చేసుకుంటోంది. నితిన్ హీరోగా తెరకెక్కిన 'చెక్' సినిమా చేసింది.చెక్ సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయింది. చెక్ సినిమా తర్వాత తిరిగి మలయాళంలో బిజీగా మారింది. తెలుగులో చాలా కాలం తర్వాత మెగా మల్టీస్టారర్ మూవీ బ్రో సినిమాలో నటించింది. కానీ ఈ సినిమా కూడా డిజాస్టర్ అయ్యింది. దాంతో తెలుగులో ఈ అమ్మడు పెద్దగా కనిపించడం లేదు.చెక్ సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయింది. చెక్ సినిమా తర్వాత తిరిగి మలయాళంలో బిజీగా మారింది. తెలుగులో చాలా కాలం తర్వాత మెగా మల్టీస్టారర్ మూవీ బ్రో సినిమాలో నటించింది. కానీ ఈ సినిమా కూడా డిజాస్టర్ అయ్యింది. దాంతో తెలుగులో ఈ అమ్మడు పెద్దగా కనిపించడం లేదు.ఇటీవల, ఆమె "గుడ్ బ్యాడ్ అగ్లీ" చిత్రంలో అజిత్ కుమార్‌తో కలిసి నటించింది. ఈ సినిమాలో కీలక పాత్రలో నటించింది. అలాగే బాలీవుడ్‌లో "త్రీ మంకీస్", "లవ్ హ్యాకర్స్", కన్నడ చిత్రం "విష్ణు ప్రియ" వంటి ప్రాజెక్టుల్లో నటించింది. ఇక ఈ బ్యూటీ సినిమాలతో కంటే సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటుంది.ఇటీవల, ఆమె "గుడ్ బ్యాడ్ అగ్లీ" చిత్రంలో అజిత్ కుమార్‌తో కలిసి నటించింది. ఈ సినిమాలో కీలక పాత్రలో నటించింది. అలాగే బాలీవుడ్‌లో "త్రీ మంకీస్", "లవ్ హ్యాకర్స్", కన్నడ చిత్రం "విష్ణు ప్రియ" వంటి ప్రాజెక్టుల్లో నటించింది. ఇక ఈ బ్యూటీ సినిమాలతో కంటే సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటుంది.సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ, తన క్రేజీ ఫోటోషూట్‌లు, డ్యాన్స్ వీడియోలతో అభిమానులను అలరిస్తుంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోలు వైరల్ గా మారాయి. ఈ పిక్స్ కు నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ, తన క్రేజీ ఫోటోషూట్‌లు, డ్యాన్స్ వీడియోలతో అభిమానులను అలరిస్తుంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోలు వైరల్ గా మారాయి. ఈ పిక్స్ కు నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

## అడివి శేష్ 'డెకాయిట్' ఎక్స్‌క్లూజివ్ సెన్సార్ రివ్యూ




అడివి శేష్ హీరోగా తెరకెక్కిన మోస్ట్ అవైటెడ్ సినిమా 'డెకాయిట్' సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. ఈ సినిమాకు సెన్సార్ బోర్డ్ ఖ/యూ సర్టిఫికెట్ జారీ చేయగా.. రన్ టైమ్ 2 గంటల 30 నిమిషాలుగా లాక్ చేశారు. ముందు నుంచి ఈ చిత్రంపై అంచనాలు భారీగానే ఉన్నాయి. పైగా శేష్ సినిమా అంటే కచ్చితంగా కొత్తగా ఉంటుందనే నమ్మకం ఆడియన్స్‌లో ఉంది. దానికితోడు మూడేళ్ళ తర్వాత ఆయన నుంచి వస్తున్న సినిమా ఇది. అన్నింటికీ మించి స్క్రీన్ ప్లే విషయంలో అడివి శేష్ సినిమాలు ఎప్పుడూ రేసుగుర్రంలా పరిగెడుతుంటాయి. డెకాయిట్‌లోనూ ఇదే జరిగేలా కనిపిస్తుంది. మునుపెన్నడూ చూడని ఇంటెన్స్ ఎమోషనల్ జర్నీతో పాటు అదిరిపోయే యాక్షన్ సీక్వెన్స్‌తో ఈ సినిమా ఉండబోతోందని సెన్సార్ టాక్ బలంగా వినిపిస్తోంది. నటీనటుల సహజమైన పెర్ఫార్మెన్స్, సీట్ ఎడ్జ్‌లో కూర్చోబెట్టే గ్రిప్పింగ్ ఎలిమెంట్స్‌తో ఈ మూవీ ప్రేక్షకులకు ఒక సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతుందని తెలుస్తోంది.నాకు బ్రేకప్ అయ్యింది.. మా అమ్మకు కూడా అది తెలుసు.. షాకింగ్ విషయం చెప్పిన కృతిశెట్టిఫస్ట్ హాఫ్ విషయానికి వస్తే.. మోసాలు, కుట్రలతో నిండిన ఒక క్రూరమైన ప్రపంచంలో పుట్టిన స్వచ్ఛమైన ప్రేమకథగా దీన్ని చూపించబోతున్నారు. హీరో హీరోయిన్లు తప్పించుకునే సన్నివేశాలను రఫ్ లొకేషన్స్‌లో విజువల్ వండర్‌గా తెరకెక్కించారు. స్టైలిష్ ఎడిటింగ్, అద్భుతమైన సినిమాటోగ్రఫీ సినిమాకు హైలైట్‌గా నిలవనున్నాయి. ఇక పవన్ సింగ్, జొనిత గాంధీ, భీమ్స్ గెస్ట్ అప్పీరెన్స్ థియేటర్లలో ప్రేక్షకులతో విజిల్స్ వేయిస్తాయని నమ్మకంగా ఉన్నారు మేకర్స్. ముఖ్యంగా అడివి శేష్, మృణాల్ ఠాకూర్ మధ్య అద్భుతమైన కెమిస్ట్రీ.. ప్రేమకు కొత్త అర్థం చెప్పే మైండ్ బ్లోయింగ్ ఇంటర్వెల్ బ్యాంగ్, అలాగే స్వామి సర్ప్రైజ్ ఫస్ట్ హాఫ్‌ను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్తాయనే టాక్ వినిపిస్తుంది. ఇక సెకండ్ హాఫ్ అంతా ఇంటర్నేషనల్ క్వాలిటీతో డిజైన్ చేసిన ఛేజింగ్ సీక్వెన్స్, యాక్షన్ స్టంట్లతో ఊపిరి బిగబట్టేలా ఉంటుందట. ఎవరూ ఊహించని ట్విస్టులు, దానికి తగ్గట్టుగా ప్రాణం పోసే బ్రిలియంట్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ప్రేక్షకులను కట్టిపడేస్తాయని సెన్సార్ టాక్.యాక్షన్‌తో పాటే కంటతడి పెట్టించే ఎమోషన్స్, దిమ్మతిరిగే రివిలేషన్స్ సెకండ్ హాఫ్‌లో మేజర్ హైలైట్‌గా నిలవనున్నాయి. ఒక కమర్షియల్ మీటర్‌లో ఒక అద్భుతమైన, ఎప్పటికీ గుర్తుండిపోయే ప్రేమకథను మేకర్స్ ఎంత వరల్డ్ క్లాస్ స్క్రీన్ ప్లేతో ప్రెజెంట్ చేశారో ఈ సినిమా చూస్తే అర్థమవుతుంది. మొత్తంగా చూసుకుంటే 'డెకాయిట్' కేవలం ఒక యాక్షన్ సినిమా మాత్రమే కాదు, బలమైన ఎమోషన్స్ ఉన్న ఒక ఎపిక్ లవ్ స్టోరీ అని సెన్సార్ రిపోర్ట్ నుంచి తెలుస్తున్న విషయం. వరల్డ్ క్లాస్ మేకింగ్, మైండ్ బ్లోయింగ్ ట్విస్టులు, లవ్ అండ్ ఎమోషన్స్ అన్నీ పర్ఫెక్ట్‌గా బ్లెండ్ అవ్వడంతో ఆడియన్స్‌కు ఇది పక్కా పైసా వసూల్ మూవీ కానుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అడివి శేష్ అకౌంట్‌లో డెకాయిట్ రూపంలో మరో ఇంటెన్స్ అండ్ సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ పడటం ఖాయమని ఈ రిపోర్ట్స్ చూస్తుంటే స్పష్టంగా అర్థమవుతోంది. మరి చూడాలిక.. ఈ రిపోర్ట్ నిజమవుతుందో లేదో ఏప్రిల్ 10న తేలనుంది.

## ఆ స్టార్ హీరో పక్కన నేను, సుధీర్ నటిచాల్సింది..






జబర్దస్త్ ద్వారా పాపులర్ అయిన నటుల్లో గెటప్ శ్రీను ఒకరు. తన కామెడీతో ప్రేక్షకులను శేషంగా ఆకట్టుకుంటూ దూసుకుపోతున్నాడు. సినిమాల్లోనూ నటిస్తూ మెప్పిస్తున్నాడు. ఇప్పటికే ఎన్నో సినిమాల్లో తన కామెడీతో నవ్వులు పూయిస్తూ అందరిని ఆకట్టుకుంటున్నాడు గెటప్ శ్రీను. ఇటీవలే రాకాస సినిమాతో మరో హిట్ అందుకున్నాడు శ్రీను. తాజాగా ఓ ఇంటర్వ్యూలో గెటప్ శీను తన కెరీర్‌లోని ఆసక్తికర విషయాలను వెల్లడించారు. తాను మొదట సినిమాల వైపు మొగ్గు చూపినా, వయసు తక్కువగా ఉండటం వల్ల అవకాశాలు రాలేదన్నాడు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వెనక్కి వెళ్లిన తర్వాత, మల్లెమాల సంస్థ తనకు రెండవ జీవితాన్ని ఇచ్చిందని తెలిపాడు శ్రీను. జబర్దస్త్ షో ద్వారా వచ్చిన విశేష ప్రజాదరణ దేశవ్యాప్తంగా తనను గుర్తించేలా చేసిందని తెలిపాడు. అయితే, టీవీలో బిజీగా ఉండటం వల్ల సినిమా అవకాశాలు కోల్పోవాల్సి వచ్చిందని శీను వెల్లడించాడుఅలాగే ఆయన మాట్లాడుతూ.. నాన్నకు ప్రేమతో చిత్రంలో తానూ, సుధీర్ చేయాల్సిన ఒక పాత్రను మిస్ చేసుకున్నానని, ఆ పాత్రను రమేష్, ఠాగూర్ రమేష్, నవీన్ పోషించారని ఆయన గుర్తు చేసుకున్నాడు గెటప్ శ్రీను. టీవీ స్టార్‌డమ్ సినిమా పాత్రలకు కొంత ఆటంకం కలిగించినప్పటికీ, మల్లెమాల పట్ల తనకు అంతులేని కృతజ్ఞత ఉందని, ఆ సంస్థ తనకు జీవితాన్ని, గుర్తింపును ఇచ్చిందని గెటప్ శీను స్పష్టం చేశాడు.గెటప్ శ్రీను మాట్లాడుతూ.. జబర్దస్త్ షో ద్వారా తనులు తవకాశాలను తగ్గించారని చెప్పారు. నాన్నకు ప్రేమతో చిత్రంలో తానూ, సుధీర్ చేయాల్సిన ఒక పాత్రను మిస్ చేసుకున్నానని, ఆ పాత్రను రమేష్, ఠాగూర్ రమేష్, నవీన్ పోషించారని ఆయన గుర్తు చేసుకున్నారు. కేవలం ఒకటి రెండు సీన్ల పాత్రలు చేయడం వల్ల సినిమాలో అంతగా గుర్తింపు రాదని, బ్రహ్మానందం వంటి ప్రముఖ హాస్యనటులు ఉన్నప్పుడు తమలాంటి వారికి ఎక్కువ మైలేజ్ రాదని శీను అభిప్రాయపడ్డారు. జబర్దస్త్ ద్వారా వచ్చిన వైల్డ్ ఇమేజ్ కారణంగా సినిమాల్లో ట్రాన్స్‌ఫార్మ్ అవ్వడం కొంత కష్టంగా మారిందని, తన సన్నిహితులైన దర్శకులు కూడా మంచి పాత్రలు ఇవ్వడానికి ఆలోచిస్తున్నారని గెటప్ శీను చెప్పుకొచ్చాడు.

## వేదం, మిరపకాయ్ సినిమాల్లో నటించిన దీక్షా సేత్ గుర్తుందా




పుట్టింది ఢిల్లీలో అయినా, పెరిగింది మాత్రం భారతదేశంలోని అన్ని ప్రధాన నగరాల్లో. ఒకప్పుడు 'వేదం' వంటి సినిమాలతో యూత్ కలల రాజకుమారిగా వెలిగిన ఆ సుందరి ప్రయాణం ఇప్పుడు ఒక కొత్త మలుపు తీసుకుంది. ఆమె ఒకప్పుడు టాలీవుడ్ లో మోస్ట్ ప్రామిసింగ్ హీరోయిన్. 'స్టైలిష్ స్టార్' సరసన ఒక వినూత్నమైన పాత్రలో కనిపించి మెప్పించింది. సముద్ర గర్భంలో దాగి ఉన్న ప్రాచీన ఓడల శకలాలను, చరిత్రను వెలికితీసే 'మెరైన్ ఆర్కియాలజిస్ట్' అవ్వాలని కలలు కనింది. కానీ విధి మరోలా తలచింది. ఒక కాలేజ్ ఈవెంట్ లో ఆమెను చూసిన ఒక స్కౌట్, ఆమె జీవిత గమనాన్నే మార్చేశారు. అలా వెండితెరపై 'పూజ'గా మన ముందుకు వచ్చిన ఆ అందాల నటి మరెవరో కాదు.. దీక్షా సేత్.1990 ఫిబ్రవరి 14న ఢిల్లీలో జన్మించిన దీక్షా సేత్ బాల్యం అంతా ప్రయాణాలతోనే గడిచింది. ఆమె తండ్రి ఐటీసీ లిమిటెడ్ లో పనిచేయడం వల్ల ఆయనకు తరచుగా బదిలీలు అయ్యేవి. ఫలితంగా ముంబై, చెన్నై, కోల్‌కతా, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరప్రదేశ్ ఇలా భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో ఆమె నివసించింది. కేవలం ఇండియాలోనే కాదు, కొన్నాళ్లు నేపాల్‌లోని ఖాట్మండులో కూడా ఉంది. ఈ భిన్నమైన వాతావరణాల్లో పెరగడం వల్ల ఆమెకు విభిన్న సంస్కృతులపై అవగాహన పెరిగింది.

## జోడీ సెట్.. పెద్ది సినిమాలో చరణ్‌తో స్పెషల్ సాంగ్ చేసేది ఈ అమ్మడేనట



సాధారణంగా సినీరంగంలో నటిగా ఓ వెలుగు వెలగాలని ఎన్నో కలలతో ఎంట్రీ ఇస్తుంటారు చాలా మంది ముద్దుగుమ్మలు. కొందరు సక్సెస్ అవుతే.. మరికొందరు మాత్రం తక్కువ సమయంలోనే గుడ్ బై చెప్పేస్తుంటారు. ప్రస్తుతం మనం మాట్లాడుకుంటున్న హీరోయిన్ మాత్రం విభిన్న కంటెంట్ చిత్రాలను ఎంచుకుంటూ తనదైన ముద్ర వేశారు. తన తండ్రి కోసమే సినిమా హీరోయిన్ అయ్యానని తెలిపింది.సినీరంగుల ప్రపంచంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది ఈ ముద్దుగుమ్మ. మొదటి సినిమాతోనే అందం, అభినయంతో అందరి దృష్టిని కట్టిపడేసింది. కేవలం కమర్షియల్ చిత్రాలకే పరిమితం కాకుండా.. పాత్రలో లోతు ఉన్న కథలను ఎంచుకుంటూ నటిగా అడియన్స్ హృదయాలు గెలుచుకుంది. ఇంతకీ ఈ హీరోయిన్ ఎవరో తెలుసా.. ? సినీరంగుల ప్రపంచంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది ఈ ముద్దుగుమ్మ. మొదటి సినిమాతోనే అందం, అభినయంతో అందరి దృష్టిని కట్టిపడేసింది. కేవలం కమర్షియల్ చిత్రాలకే పరిమితం కాకుండా.. పాత్రలో లోతు ఉన్న కథలను ఎంచుకుంటూ నటిగా అడియన్స్ హృదయాలు గెలుచుకుంది. ఇంతకీ ఈ హీరోయిన్ ఎవరో తెలుసా.. దాదాపు పదేళ్లుగా సినీరంగంలో హీరోయిన్ గా కొనసాగుతుంది. తెలుగులో చేసింది తక్కువ సినిమాలే అయినప్పటికీ గుర్తిండిపోయే పాత్రలతో ప్రేక్షకుల మనసులలో సుస్థిర స్థానాన్ని ఆక్రమించుకుంది. విజయ్ దేవరకొండ, నాని వంటి హీరోలతో మొదటి చిత్రంతోనే అవకాశం అందుకుంది. ఆమె డైరెక్టర్ నాగ్ అశ్విన్ లక్కీ ఛార్మ్ అని పలు సందర్భాల్లో చెప్పుకొచ్చారు.దాదాపు పదేళ్లుగా సినీరంగంలో హీరోయిన్ గా కొనసాగుతుంది. తెలుగులో చేసింది తక్కువ సినిమాలే అయినప్పటికీ గుర్తిండిపోయే పాత్రలతో ప్రేక్షకుల మనసులలో సుస్థిర స్థానాన్ని ఆక్రమించుకుంది. విజయ్ దేవరకొండ, నాని వంటి హీరోలతో మొదటి చిత్రంతోనే అవకాశం అందుకుంది. ఆమె డైరెక్టర్ నాగ్ అశ్విన్ లక్కీ ఛార్మ్ అని పలు సందర్భాల్లో చెప్పుకొచ్చారు.ఆమె మరెవరో కాదండి హీరోయిన్ మాళవిక నాయర్. ప్రస్తుతం శర్వానంద్ సరసన బైకర్ చిత్రంలో పెరిగింది. చిన్నప్పటి నుంచే సైన్స్ సబ్జెక్టుపై ఇష్టం పెంచుకున్న ఈ అమ్మడు.. ఆస్ట్రోనాట్ (వ్యోమగామి)కావాలని కలలు కనేవారట. స్కూల్ రోజుల్లోనే స్విమ్మింగ్ లో పతకాలు సాధించిందట. ఆమె మరెవరో కాదండి హీరోయిన్ మాళవిక నాయర్. ప్రస్తుతం శర్వానంద్ సరసన బైకర్ చిత్రంలో నటిస్తుంది. ఢిల్లీలో జన్మించిన ఈ అమ్మడు కొచ్చిలో పెరిగి ంది. చిన్నప్పటి నుంచే సైన్స్ సబ్జెక్టుపై ఇష్టం పెంచుకున్న ఈ అమ్మడు. ఆస్ట్రోనాట్ (ని కలలు కనేవారట. స్కూల్ రోజుల్లోనే స్విమ్మింగ్ లో పతకాలు సాధించిందట.


Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.